VISALAANDHRA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd No H. 203

'విశాలాంధ్ర' చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు 3-75		రు 4-25
3 నెలలకు	రు 11-25	..	రు 12-75
6 నెలలకు	రు 22 00	..	రు 25 50
సంవత్సరానికి	రు 44 00	.	రు 51-00

సంపుటి 16, సంచిక 273 | విజయవాడ 26—12—1966 సోమవారం | [6 పేజీలు 10 పై.

కంకి-కొడవలి

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల గుర్తు

అమృతసర్‌లో సైన్యం: పలువురు అకాలీ నాయకుల అరెస్టు

సంత్ ఆత్మ హనన తేదీ సమీపిస్తున్నందున రాష్ట్రంలో ఉద్రిక్తస్థితి

అమృతసరుకు సైన్యం పిలిపింపు

అమృతసర్, డిసెంబరు 25

నగరంలో శాంతిభద్రతల రక్షణకంటూ అధికారులు నగరంలోకి సైన్యాన్ని రప్పించారు.

ఈరోజు ఉదయం నగర వీధుల్లో సైనికులు కవాతు జరిపారు.

రాజస్థాన్ కాంగ్రెస్‌లో ముసలం:

ఇద్దరు మంత్రులతోసహా పెక్కుమంది వైదొలగడానికి నిర్ణయం

జైపూర్, డిశంబర్ 25

రాజస్థాన్ రెవిన్యూ మంత్రి శ్రీ కుంభరాం ఆర్యా, పరిశ్రమల మంత్రి హరీష్‌చంద్ర నాయక్‌తోసహా రాజస్థాన్ కాంగ్రెస్‌లోని తిరుగుబాటుదార్లు కాంగ్రెస్ సంస్థ నుండి వైదొలగడానికి నేడిక్కడ నిర్ణయించారు.

వారు నేటి ఉదయం ఇక్కడ సమావేశం జరిపి ఈ నిర్ణయం గైకొన్నారు.

కేంద్ర రాష్ట్రమంత్రులతో ఢిల్లీలో ప్రధానిచర్చలు

అమృతసర్, డిసెంబరు 25

అమృతసర్ పట్టణంలోనికి ఈ రోజు సైన్యం రావించబడింది నేటి ఉదయం 10 గంటల నుండి 48 గంటలపాటు కర్ఫ్యూ విధించారు. సర్క్యులర్ రోడ్డు, పరిసర ప్రదేశాలలో నైతం కర్ఫ్యూ అమలు జరుగుతున్నది.

మాస్టర్ తారాసింగ్ గ్రూపుకు చెందిన అకాలీ నాయకులనేకమందిని నేటి ఉదయం పోలీసులు శిక్షాస్మృతి 107, 151 సెక్షన్ల క్రింద అరెస్టు చేశారు. పంజాబ్ పరిస్థితిపై నేటి ఉదయం శాస్త్రి ముఖ్యమంత్రి, తదితరులు ఢిల్లీలో హోంమంత్రితో చర్చలు జరిపారు.

సంత్‌పతేసింగ్ నిరాహారదీక్ష ఆత్మ హననానికి ఆయన సంకల్పంపల అమృతసర్‌లో ఏర్పడిన కల్లోల పరిస్థితి, తీవ్రతల మూలంగా 48 గంటలపాటు కర్ఫ్యూ విధించినట్టు అమృతసర్‌జిల్లా మేజస్ట్రేటు శ్రీ కుల్వంత్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు

అకాలీ నాయకుల అరెస్టులు

శాంతికి భంగం కలిగించవలసివుతున్నదనే కారణంతో మాస్టర్ తారాసింగ్ గ్రూపుకు చెందిన అనేకమంది అకాలీ నాయకులను పోలీసులు నేటి తెల్లవారు ఝామున శిక్షాస్మృతి 107, 151 సెక్షన్ల క్రింద నిర్బంధించారు.

అరెస్టయిన వారిలో శిరోమణి అకాలీదళ్ అధ్యక్షులు గ్యాని జైల్ సింగ్, పట్టణ అకాలీదళ్ అధ్యక్షులు సర్దార్ పూరన్ సింగ్, శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ సభ్యులు సర్దార్ నారాయణ్ సింగ్ ఖురానా, గురుద్వారా ప్రబంధక కమిటీ కార్యదర్శి సభ్యులు సర్దార్ దర్శన్ సింగ్ మున్సునూరు ఉన్నారు.

అకాలీదళ్ కార్యదర్శి గ్యానీఅజ్మేర్‌సింగ్ ఇంటిపై సైతం పోలీసులు దాడిచేశారు. కానీ ఆయన కనిపించలేదు. ఆయన స్వర్ణదేవాలయం ప్రాంగణంలో ఆశ్రయంపొందివున్నట్లు భావించబడుతున్నది.

సర్దార్ జోగిందర్‌సింగ్ ఖురానా కుమారుడు సర్దార్ సంత్‌పతేసింగ్‌ను స్థానిక పోలీసులు అరెస్టుచేశారు.

సంత్‌పతేసింగ్ అకాలీదళ్ అధ్యక్షులు గత రాత్రి గురుద్వారా ముక్తిసాహిబ్‌లో జరిగిన సభలో గ్యానీ భూపేందర్‌సింగ్ ప్రసంగిస్తూ శ్రీ సంత్‌పతేసింగ్ దీక్షకు తమ తోడ్పాటును ప్రకటించారు.

ప్రముఖులతో ప్రధాని సంప్రతింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

అకాలీ నాయకుడు సంత్‌పతేసింగ్ ప్రాయోపవేశం గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీ రోజు కేంద్ర హోంమంత్రి శ్రీ చవాన్‌తోనూ, పంజాబ్ హర్యానా రాష్ట్రాల, ముఖ్యమంత్రుల తోనూ సుదీర్ఘ సమాలోచనలు జరిపారు.

ఈ సమాలోచనల్లో నిన్ననే అమృతసర్ వెళ్ళివచ్చిన లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్, రక్షణమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్, పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు జైల్‌సింగ్, పెప్సూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి శ్రీ ఇర్నాల్‌సింగ్ కూడా కొద్ది సేపు పాల్గొన్నారు.

పంజాబ్ సమస్య పరిష్కారానికి గల అవకాశాల గురించి వారు చర్చించారు.

అయితే యీ చర్చల గురించి యీ రోజు మధ్యాహ్నం వరకు ఎవరూ ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

ఈ రోజు సాయంత్రం గానీ, రాత్రికానీ పంజాబ్, హర్యానాల ముఖ్యమంత్రులు ఒక సంయుక్త ప్రకటన వెలువడ చేయవచ్చునని భావించబడుతున్నది.

రెండుగంటలపాటు అతి గోప్యంగా జరిగిన ఈ సమావేశం అనంతరం తమను కలుసుకున్న పత్రికల వారడిగిన ప్రశ్నలకు వీరు తలకొకవిధంగా సమాధానాలిచ్చారు

తమ రాష్ట్రానికి అవసరమైన ఆహారం పంపమని అడిగేందుకోసం తాను ప్రధానిని కలుసుకున్నానని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్ శర్మ చెప్పారు.

తాను వెంటనే అమృతసర్ వెళ్ళేదీ లేదీ యిప్పుడే చెప్పలేనని పంజాబ్ ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడే చెప్పవలసింది యేమీలేదు అని స్వరణ్‌సింగ్ సమాధానం చెప్పారు.

ఈ సమావేశం తరువాత సంత్ ఫతేసింగ్, ప్రముఖ అకాలీదళ్ నాయకులు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఉధమ్‌సింగ్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌జీ, మరో పంజాబీ పార్లమెంటు సభ్యులు ప్రధానిని కలుసుకొని మాట్లాడారు.

ఢిల్లీలో 14 మంది అకాలీల అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 25

ఢిల్లీ రాష్ట్ర అకాలీ దళానికి చెందిన 14 మంది ప్రముఖులను పోలీసులు యీ రోజు అరెస్టుచేశారు. అరెస్టయినవారిలో ఢిల్లీ అకాలీ సంస్థ అధిపతి శ్రీ రాజ్‌దార్‌సింగ్ కూడా వున్నారు.

సంత్ ఫతేసింగ్ ప్రాయోపవేశాన్ని సమర్థిస్తూ ఒక మెమొరాండం సమర్పించేందుకు వారు ప్రధాని భవనం వద్దకు వచ్చారు.

ఆ భవనాన్ని పోలీసులు పెద్ద బందోబస్తుతో కాపలా కాస్తున్నారు.

ప్రధానమంత్రి నివాస భవనంముందు అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో ఢిల్లీ అకాలీ సంస్థ అధిపతి శ్రీ రాజ్‌దార్‌సింగ్ కూడా వున్నారు.

హాలెండ్ అంతటా అవెరికావ్యతిరేక ప్రదర్శనలు:

వియత్నాం యుద్ధానికి నిరసన: క్రిస్మస్ సందర్భంగా

హేగ్ (హాలెండ్) డిశంబరు 25

నిన్నరాత్రి హాలెండ్ దేశమంతటా వియత్నాంపై అమెరికా దురాక్రమణకు నిరసనగా ముమ్మరంగా ప్రజాప్రదర్శనలు జరిగాయి.

రాత్రివేళ వలె పరిపరితంగా పున్నా లెక్కచేయకుండా ప్రదర్శనలు వీధుల్లోకివచ్చాయి.

అమ్‌స్టర్‌డాం నగరంలో కోమన్ కాథలిక్, ప్రొటెస్టెంట్ మతావలంబకులు ఒక వంద మందికి పైగా మౌనప్రదర్శన చేశారు. "క్రీస్తు పేరిట విజ్ఞప్తి — ఈ యుద్ధాన్ని మానండి" అని రాసివున్న ఒకే ఒక బ్యానర్‌ను వారు ప్రదర్శించారు.

హేగ్ ప్రభుత్వం వియత్నాంలో అమెరికా యుద్ధానికి బలపరిచే విధానాన్ని విరమించాలని, యుద్ధాన్ని నిలుపుచేసేందుకు కృషి చేయాలని కోరుతూ వారు కరపత్రాలు పంచారు.

రాజధాని హేగ్ నగరంలో వియత్నాంలో శాంతికోసం ప్రార్థనలు చేస్తూ, ఒక క్రైస్తవ కుటుంబం నేటి తెల్లవారుజామున పార్లమెంటు భవనంలో తిష్టవేసింది.

ఈ నగరంలోని అమెరికా రాయబార కార్యాలయం ఎదుట ఒక క్రిస్మస్ వృక్షాన్ని నాటి దానిచుట్టూ చేరి వందలాది పౌరులు శాంతి గీతాలు ఆలపించారు. వియత్నాంలో యుద్ధం విరమించాలని వారు నినాదాలు చేశారు.

యూట్రెక్ట్ నగరంలో విద్యార్థులు నగర మునిసిపల్ కార్పొరేషన్ హాల్‌కెదట ఒక శాంతి శిబిరాన్ని ఏర్పాటుచేసి, యుద్ధ వ్యతిరేక కరపత్రాలు పంచారు

లండన్ శివార్లలో రెండు రైలు బండ్ల ఢీ

21 మందికి గాయాలు

లండన్, డిసెంబరు 23

లండన్ శివార్లలో రెండు రైళ్ళు ఢీకొన్న ఫలితంగా 21 మంది గాయపడ్డారు. 12 సంవత్సరాల బాలికకు కాలిమీద బలమైనగాయం తగిలింది.

ఉత్తరప్రదేశ్ ఎన్. జీ. ఓ. పోరాటం.

2,800 మంది ఉద్యోగుల సస్పెన్షన్

ఉద్యోగుల న్యాయమైన పోరాటాన్ని అణచడానికి రాష్ట్రప్రభుత్వ దమనకాండ

లక్నో, డిశంబరు 25

ఉత్తరప్రదేశ్‌లో తమ న్యాయ సమ్మతమైన కోర్కెల కోసం సమ్మె కొనసాగిస్తున్న ఉద్యోగులపై రాష్ట్రప్రభుత్వం దారుణమైన దమనకాండను ఉపయోగిస్తున్నది ఇప్పటికి 2 వేల 7 వందల 90మందిఉద్యోగులను భర్తరఫ్‌చేయడంగానీ, సస్పెండు చేయడంగానీ జరిగింది

లక్నో వెలుపల పనిచేసే 978 మంది ఉద్యోగులను ఇంతవరకూ ప్రభుత్వం సస్పెండు చేసింది.

ఈనెల 23వ తేదీనుండి సామూహిక అరెస్టుల ఉద్యమం కోసం ఉద్యోగులు నిర్ణయించిన ఆందోళనార్థమ్మును ఈనెల 29 వ తేదీన లక్నో లో ప్రధాని ఇందిరాగాంధీ వర్యటన దృష్ట్యా వాయిదా వేసినట్లు ఉద్యోగ వర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు.

ఉద్యోగుల ప్రతినిధివర్గం ఒకటి ప్రధాన మంత్రిని కలుసుకొని ఆమెకు పరిస్థితిని వివరించగలదని వారు చెప్పారు. ఆమె అంగీకరించే పక్షంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ఆమెను తీసుకువెళ్ళి అక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించడం జరుగుతుందని వారు అన్నారు.

నాగా చొరబాటు దారుల ఆకస్మిక దాడి

ఇంఫాల్, డిశంబరు 24

ఈ నెల 22 వ తేదీన మణిపూర్ రిపబ్లిక్‌లోని యుథరల్ ప్రాంతాల్లో నాగాచొరబాటు దారులను, భారతీయ భద్రతాదళాలకు జరిగిన కాల్పులలో ఒక నాగా గ్రామస్థుడు మరణించాడని నేడిక్కడి కందిన తాజా వార్తలు తెలియజేస్తున్నవి.

గతరాత్రి యుథరల్‌లోని నజెమ్ గ్రామం పై 100 మందికి పైగా నాగా చొరబాటుదారులు లైట్‌మెషీన్ తుపాకులతో ఆకస్మికంగా గ్రామపై ఆకస్మిక దాడిని చేశారని వార్త తీవ్రతను తెలియజేస్తున్నది. భద్రతా దళాలకు, చొరబాటుదారులకుమధ్య తీవ్రంగా కాల్పులు జరిగినవి. కాని పూర్తి వివరం కింకా తెలియలేదు.

హైదరాబాద్ క్రికెట్ టెస్ట్

భారతీయ జట్టుచే 6 వికెట్లకు 421 పరుగులు

హైదరాబాద్, డిసెంబరు 25

ఇక్కడి లాల్‌బహదూర్ స్టాడియంలో ఆస్ట్రేలియా పాతకాలపు జట్టుకు, భారతీయ పాతకాలపు జట్టుకు, మధ్య నేటికి రెండు రోజులుగా జరుగుతున్న క్రికెట్ మ్యాచిలో భారత జట్టు యీరోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టంతో 421 పరుగులు చేసింది

మత సంస్థల్లో సభ్యత్వం

ప్రభుత్వోద్యోగులపై ఆంక్ష

న్యూఢిల్లీ, డిసెంబరు 25

మతసంస్థలైన ఆర్.ఎస్.ఎస్. జమైత్ - ఇ - ఇస్లామీ సంస్థలలో సభ్యుడుగానీ లేదా అనుచరుడుగానీ ఉన్న ప్రభుత్వోద్యోగులపై శిక్షణా చర్యలు గైకొనబడతాయి

కేంద్ర మంత్రిత్వశాఖ నిన్న ఒక ప్రకటనచేస్తూ ఈ విషయాన్ని స్పష్టీకరించింది.

ఈ సంస్థల కార్యకలాపాలతో పాల్గొనే ప్రభుత్వోద్యోగులపై కేంద్ర ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనా నియమావళిలోని 5వ రూలు క్రింద ఒకటవ సబ్ రూలును అనుసరించి చర్యలు గైకొనబడతాయని ఈ ప్రకటన స్పష్టంచేసింది.

మత సంస్థలైన ఆర్.ఎస్.ఎస్. జమైత్-ఇ.ఇస్లామీ సంస్థలగురించి ప్రభుత్వవిధానం గురించి రేకెత్తినకొన్ని సందేహాల నివృత్తి కారకే ప్రభుత్వం ఈ స్పష్టమైన ప్రకటన చేయవలసివచ్చింది.

ప్రభుత్వోద్యోగులెవరూ రాజకీయ పార్టీలలో సభ్యత్వం కలిగి వుండరాదనీ, రాజకీయ పార్టీలకు అనుచరులుగా వుండరాదనీ, ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిలోని 5 వ రూలు.(1) వ సబ్ రూలు నిర్దేశిస్తుంది.

హైకోర్టుల వేర్పాటు; విడిగా గవర్నర్ల నియామకం

తమ ఆమోదం తెలుపుతూ పంజాబ్ హర్యానా ముఖ్యమంత్రుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 25

విడివిడిగా గవర్నర్ల నియామకమూ, రెండు హైకోర్టుల యేర్పాటు, తమకు సమ్మతమేనని, పంజాబ్ హర్యానాముఖ్యమంత్రులు నేటి సాయంత్రం ఒక సంయుక్త ప్రకటన చేశారు.

కేంద్ర హోంమంత్రి యిటీవల రాజ్యసభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా చర్యలు తీసుకోవలసిందిగా యీ రోజు ఉదయం తాము ప్రధాన మంత్రిని కోరామని వారు యీ ప్రకటనలో తెలియజేశారు.

గవర్నర్ల యేర్పాటువల్ల ఆర్థిక సంపత్సరారంభం నుంచి అమలు జరపాలని తాము ప్రధానికి సూచించామని వారు చెప్పారు.

హైకోర్టులను వేరుచేసే విషయం వల్ల పార్లమెంటు సమావేశంలో చిరు ప్రశ్నలు పెట్టవలసిందిగా తాము కేంద్రానికి సలహా యివ్వడానికి సిద్ధపడ్డామని తెలియజేశారు.

ఉభయ రాష్ట్రాలమధ్యనున్న వారు ప్రతివాదాల విషయమై అంగీకార నిర్ణయాలకు వచ్చేటందుకు తాము తిరిగి సంప్రదింపులు జరుపుతామని. భారత ప్రభుత్వంతోనూ సహకరించనని జరుపుతామని వారు యీ ప్రకటనలో తెలియజేశారు.

ధానీకి మరణశిక్ష

సింగపూర్, డిసెంబరు 24

ఇండోనీషియా వైమానికదళ మాజీ ప్రధాన అధిపతి ఓనర్ ధానికి నేటితాత్కాలికరాజధానిలో ప్రత్యేక సైనిక న్యాయస్థానం మరణశిక్షను విధించింది.

గతంలో జరిగిన అక్రమాలు సైనిక తిరుగుబాటుకు పాల్పడ్డాడని ఈయనపై నేరం ఆరోపించారు.

ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నోను పదవినుండి తొలగించేందుకు ఓనర్ ధానికి కొద్ది మాసంక్రితం జరుగుతున్న కుట్రకు ఒక పథకం యిచ్చినట్టు ఆరోపణ.

ధానీ యిచ్చిన అన్ని వివరణలను ప్రధాన న్యాయమూర్తి తిరస్కరించారు.

"తన వ్యక్తిగత కోర్కెలను యింకా పెంచుకొనడానికి కమ్యూనిస్టుల చేతులలో ధానీ పనిముట్టుగా తయారయ్యాడని న్యాయమూర్తి ప్రకటించారు.

ధానీ తన పై అధికారులనుండి అదేశాలు మార్గం అందజేస్తుందే వారిని తెలియచేసిన విషయాలను న్యాయమూర్తి తిరస్కరించారు.

తిరుగుబాటు విషయం ధానికి ముందుగానే తెలుసునని, అయితే అయన తనపై అధికారులకు తెలియచేయలేక పోయారనీ తప్పుగా బాటు చేయడానికి, విమానాలను అక్రమంగా ఉపయోగించడానికి అంగీకరించాడనీ, కమ్యూనిస్టు వారి నాయకులు కోరితే వారికోసమే సహాయం చేశాడని కర్నల్ సుహార్తో తెలిపారు.

విమానదళం, కమ్యూనిస్టులు ఒకప్రక్క సైనికులు, నౌకాదళ, పితరులకు ఒక ప్రక్కనా వుండేటట్టుచేసి సైన్యాన్నుతెలుగా చీలిపోవాలని తాము కోరుకున్న విషయాన్ని ధాని అంగీకరించాడని, కర్నల్ సుహార్తో చెప్పారు.

ఇండోనీషియాకు 125000 అమెరికా డాలర్లు యిస్తానన్న వైమానికదళ అధికారులకు, ధానీ రహస్యంగా వైమానికదళ మాజీ అధ్యక్షులు సర్దార్ సంత్‌పతేసింగ్, పెప్సోలియమ్ శాఖామంత్రి ఉపమంత్రి శ్రీ ఇర్నాల్‌సింగ్ కూడా కొద్ది సేపు పాల్గొన్నారు.

పంజాబ్ సమస్య పరిష్కారానికి గల అవకాశాల గురించి వారు చర్చించారు.

అయితే యీ చర్చల గురించి యీ రోజు మధ్యాహ్నం వరకు ఎవరూ ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.

ఈ రోజు సాయంత్రం గానీ, రాత్రికానీ పంజాబ్, హర్యానాల ముఖ్యమంత్రులు ఒక సంయుక్త ప్రకటన వెలువడ చేయవచ్చునని భావించబడుతున్నది.

రెండుగంటలపాటు అతి గోప్యంగా జరిగిన ఈ సమావేశం అనంతరం తమను కలుసుకున్న పత్రికల వారడిగిన ప్రశ్నలకు వీరు తలకొకవిధంగా సమాధానాలిచ్చారు

తమ రాష్ట్రానికి అవసరమైన ఆహారం పంపమని అడిగేందుకోసం తాను ప్రధానిని కలుసుకున్నానని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్ శర్మ చెప్పారు.

తాను వెంటనే అమృతసర్ వెళ్ళేదీ లేదీ యిప్పుడే చెప్పలేనని పంజాబ్ ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడే చెప్పవలసింది యేమీలేదు అని స్వరణ్‌సింగ్ సమాధానం చెప్పారు.

ఈ సమావేశం తరువాత సంత్ ఫతేసింగ్, ప్రముఖ అకాలీదళ్ నాయకులు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఉధమ్‌సింగ్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌జీ, మరో పంజాబీ పార్లమెంటు సభ్యులు ప్రధానిని కలుసుకొని మాట్లాడారు.

నిరాహారవ్రతాల నిషేధ శాసనం

ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదని శ్రీ పఠక్

కోయంబత్తూర్, డిసెంబరు 25

నిరాహారవ్రతాల్ని ఆత్మహననయత్నాల్ని నిషేధించేందుకు శాసనం చేయాలా లేదా అనేవిషయం కేంద్రం యింకా నిర్ణయించవలసి వలసివుంది. అయితే దేశంలో యిలాంటి పద్ధతులపట్ల ప్రజాభిప్రాయంలో విముఖత పెరుగుతున్నందువల్ల, యిలాంటి శాసనం అవసరం వుండకపోవచ్చు అని కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ, జి. యస్. పఠక్ ఈ రోజు యిక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఇలాంటి పద్ధతులు ప్రజాస్వామిక వ్యవస్థలో స్థానం లేదు. బలమైన ప్రజాభిప్రాయమే. అలాంటి పద్ధతులను నిరోధిస్తుంది అని ఆయన అన్నారు.

1967 లో స్వీకరించవలసిన ప్రధాన దేశం అంతటా సార్వత్రిక ఎన్నికలు జరిగితీరుతాయి. ఎలాంటి అనిశ్చితులున్నా ఎన్నికల్ని వాయిదా వేయడం జరగదని ఆయన అన్నారు

శ్రీ కృష్ణమేనన్ రాజీనామాపై వ్యాఖ్యానించ వలసిందిగా కోరిన ఒక విలేకరి సూచనకు సమాధానం యిస్తూ. అది అయన వ్యక్తిగత వ్యవహారమనీ. వ్యక్తులు ఎంత గొప్పవారైనా వారు లేకపోయినంతమాత్రాన కాంగ్రెస్ సంస్థ పనేమీ నిలిచిపోదు అని ఆయన అన్నారు.

శ్రీ పఠక్ ఉదకమండలంలో జరుగనున్న న్యాయశాస్త్ర గోష్ఠిని ప్రారంభించారు.

ఈ గోష్ఠిలో పరస్పరసీమాంతాల్ని ప్రవర్తించి, ఎదిగేటటువంటి పద్ధతులలో ఆ సిద్ధాంతాలు స్వభావాలు మారుతున్నప్పుడు ఆ సిద్ధాంతాలు అనేదాని నిర్వచనగురించి ఆలోచనగా చర్చజరుగుతుంది అని శ్రీ పఠక్ చెప్పారు.

సుకర్నో పదవిలోకి ధానీ అధ్యక్షులుగా వచ్చినట్లయితే, కమ్యూనిస్టులు అణచివేయబడతారని వ్రాయబడ్డ ఆరోపణలు

తిరుగుబాటు చేయాలని ఎదురు చేసిన విషయం తనకు తెలియదనీ, తాను అనేక కమ్యూనిస్టులు వారికోసం ధాని అన్నాడు.

ఎయిర్‌ఫోర్స్ మార్షల్ ధానిను వెంటనే అరెస్టు చేయాలనీ, ప్రభుత్వానికి సంబంధించి యితరవిషయాలనుండి ఆయన్ను తొలగించాలని, ప్రెస్టిజ్‌ఫుల్ అయిందనీ, ధానికి అప్పగించిన బాధ్యతలన్నీటినీ తొలగించాలని మూడో కోర్టు ఆదేశించింది.

చంద్రో పరితలంపై సోవియట్ లూనా-13

వానమని చంద్ర మండల యాత్రకు మరొక ముందడుగని శాస్త్రవేత్తల భావన

మాస్కో, డిసెంబరు 25

సోవియట్ యూనియన్ చంద్రోపరితల పరిశోధనకై బుధవారంనాడు ప్రయోగించిన రోదసీ నౌక లూనా - 13 నిన్న రాత్రి చంద్ర మండలంపై జయప్రదంగా దిగింది.

సోవియట్ సాధించిన ఈ విజయం మానవుడు జయప్రదంగా చంద్ర మండల యాత్ర చేయడానికి మరొక ముందడుగు అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

భారత కాలమానం ప్రకారం గత రాత్రి 11.31 నిమిషాలకు చంద్రో పరితలంపై తిలా ప్రదేశంలో, నిర్జలమైన తుఫాను మధ్యలో అంతరిక్షం నోవియట్ లూనా-13 దిగిన ప్రాంతంలో లూనా-13 సైతం మెల్లగా దిగింది.

ఈ సంవత్సరంలో ప్రయోగించిన అమెరికా సర్వేయర్ నౌక సైతం ఇదేప్రాంతంలో దిగిన విషయం పాఠకులకు విదితమే.

సోవియట్ ప్రయోగించిన లూనా 13 ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసపు తేదీన భూమి చుట్టూ తిరుగుతూ చంద్రో పరితలంపై జయప్రదంగా దిగింది.

వచ్చే సంవత్సరం నవంబరు 7 వ తేదీన సోవియట్ విప్లవకర్తల 50 వ వార్షికోత్సవ సందర్భంలో మానవుడు చంద్రమండల యాత్రకు వెళ్ళడానికి సన్నాహాలు సోవియట్ సాధించిన లూనా - 13 విజయం వారిని విశ్వాసాలు పెంచుతున్నదని రాయిటర్ విలేకరి కథనం.

చంద్రమండల పరిశోధనకు ఈ సంవత్సరం సోవియట్ ప్రయోగించిన రోదసీ నౌకలలో లూనా - 13 ఒకటి. మిగిలినవి రోదసీ నౌకలు చంద్రునికి ఉపగ్రహాలుగా అంతరిక్షంలో పరిభ్రమిస్తున్నవి.

లూనా 9 లో ఆపర్చిన నాలుగు ఎరోస్ పరికరాల్ని సక్రమంగా పనిచేస్తున్నవి. లేదా సిగ్నల్స్ అందాయని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

హిరేన్, రేణూలకు పోటీ పెట్టకుండా వినమహాయించరుకు

శ్రీ రణదివే పత్రికాగోష్ఠి

రాయపూర్, డిసెంబరు

భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీల మధ్య సద్భావనా పూర్వక ఎన్నికల అవగాహనగానీ లేదు ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు తమ పార్టీ పోటీ పెడుతుంటా వుండటంతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ బి. టి. రణదివే నేడిక్కడ పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు.

పంచి పార్టమెంటరీ సభ్యుడు అన్న కారణంగా హిరేన్ ముఖర్జీకి - రేణూ చక్రవర్తికి పోటీ పెట్టకూడదనే ప్రశ్న లేదనేలేదు శ్రీ రణదివే అన్నారు.

తమ పార్టీ మధ్యలో ఇలాంగా పున్నదో అర్థంకావటంలేదు అయనన్నారు. కేరళ, ఆంధ్రప్రదేశ్ పశ్చిమబెంగాలులో తమ పార్టీ కేంద్రకమిటీ ఏమి చేస్తున్నదని తమకు అన్నారు. బీహార్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో మధ్యంతరం అధ్యక్షులు కీ పెడుతున్నారని అయన పేర్కొన్నారు.

మధ్యప్రదేశ్‌లో 7 పార్లమెంటు సీట్లకు పోటీపెట్టాలని తమపార్టీ నిర్ణయించినదనీ, కేరళ లో ఫిలామ్ పార్లమెంటు నియోజకవర్గం నా వున్నదని అయన అన్నారు.

కేరళ రాష్ట్రంలోనే ఎన్నికల సద్భావనా జరిగాయనీ, కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీల మధ్య సద్భావనా పూర్వక ఎన్నికల అవగాహనగానీ లేదు ప్రాంతాలలో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు తమ పార్టీ పోటీ పెడుతుంటా వుండటంతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ బి. టి. రణదివే నేడిక్కడ పత్రికల వారితో ప్రసంగిస్తూ అన్నారు.

లండ శివార్లలో రెండు రైలు బండ్ల ఢీ

21 మందికి గాయాలు

లండన్, డిసెంబరు 23

లండన్ శివార్లలో రెండు రైళ్ళు ఢీకొన్న ఫలితంగా 21 మంది గాయపడ్డారు. 12 సంవత్సరాల బాలికకు కాలిమీద బలమైనగాయం తగిలింది.

దుగ్గిరాల నియోజకవర్గంలో శ్రీ వాసిరెడ్డి శివలింగ ప్రసాద్‌కు పార్టీ తోడ్పాటు

ఆయన విజయానికి శాయశక్తులా కృషి చేయవలసిందిగా ప్రదేశ్ సమితి విజ్ఞప్తి

విజయవాడ డిశంబరు 25

దుగ్గిరాల నియోజక వర్గంలో కిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వాసిరెడ్డి శివలింగ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నది.

వచ్చే ఎన్నికలలో శ్రీ వాసిరెడ్డి శివలింగ ప్రసాద్ విజయానికి సర్వశక్తులా కృషి చేయవలసిందిగా వారు కోరారు.

కార్యకర్తలూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి అన్నారు. అలానే ఆయన విజయానికి కృషి చేయవలసిందిగా ఆ నియోజకవర్గం అమ్మ మహిళా ప్రకటనానికి సమితి జ్ఞప్తి చేస్తున్నది.

నిన్నటివార్తలు మితమైన కోర్కెల పరిరక్షణ బెంగాల్‌లో ఎన్నికల సద్భావనా కమ్యూనిస్టు ఆశించారు.

కాళ్ళేరు పశ్చిమబెంగాల్ ప్రజలు సమ్యులు ఎన్నికలలో పోటీ చెయ్యరాదని తాత్కాలిక అధ్యక్షులు గులాం కాదిర్ పత్రికా సమ్యులకు ఆదేశించారు.

నేను వగిలిన ముత్యాన్ని!
రాలి పోయిన పుష్పాన్ని!
సంఘంచే వెలివేయబడిన
పరాజితను! కాని...
నాకథ విన్నవారంతా
నన్ను... త్యాగమయివి...
దేవతవి.. అన్నారు!
మీరేం అంటారు?
శ్రీమతి
చూసి చెప్పండి!

విశాలాంధ్ర

వియత్నాంలో శాంతికి ఆటంకమేమిటి ?

నేడు ప్రపంచ మంతటా ఏసు క్రీస్తు 1967 వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటారు. అధికార పీఠం జరిపే దుర్మార్గాన్ని హింసా కాండను ప్రతిఘటించడంలో బలియైన ఆ మహాపురుని పేరుతో క్రీస్తు శకం ఆవిర్భవించింది. ఆయన పేరిట వెలసిన క్రిస్టియన్ మతం ప్రపంచం మూల మూలలకు వ్యాపించింది.

క్రీస్తుమతావలంబకులమని చెప్పుకునే సామ్రాజ్యవాద దేశాలు రెండు శతాబ్దాలుగా ఆఫ్రికా ఆసియా ఖండాల్లోని కోట్లాది ప్రజలను వలస బానిసత్వంలో పుంచి దోచుకున్నాయి నాగరికతను వ్యాప్తి చేస్తున్నామనే సాకుతోనే పశ్చిమ రాజ్యాలు తమ ఆర్థిక దోపిడిని, రాజ్య విస్తరణ కాంక్షను మరుగుపరుచుకునేవి.

ఐతే రెండో ప్రపంచయుద్ధానంతరం సుతం పేరిట వలస దోపిడిని సాగించే రోజులు గతించాయి భారతీయులం రాజకీయ స్వాతంత్ర్యం సాధించుకున్నట్లుగానే ఆసియా, ఆఫ్రికా దేశాల్లోని కోట్లాది ప్రజలు జాతీయ విముక్తి సాధించుకున్నారు. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, స్వయం సమృద్ధిని సాధించుకొనేందుకు పోరాటం నిరంతరాయంగా కొనసాగుతోంది.

ఫ్రెంచి సామ్రాజ్యవాదుల వలసశృంఖలాలను అశేష త్యాగాల ద్వారా వియత్నాం ప్రజలు బద్దలు కొట్టారు. హోచిమిన్ నాయకత్వాన స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించుకున్నారు. కాని వియత్నాంనుండి ఫ్రెంచి సామ్రాజ్యవాదులు గత్యంతరం లేక తొలగిపోవడానికి అంగీకరించినా, అమెరికన్ సామ్రాజ్యవాదులు మాత్రం ఆ స్థానంలో తిష్ట వేయడానికి పూనుకున్నారు. జనీవాలో జరిగిన అంతర్జాతీయ ఒప్పందానికి విరుద్ధంగా దక్షిణ వియత్నాంలో తమ తాబేదారీ ప్రభుత్వానికి రక్షణగా దాదాపు నాలుగు లక్షల సాయుధ సేనలను, బృహత్ నావికా దళాన్ని, వేలాది విమానాలను దించి మారణహోమాన్ని జరుపుతున్నారు.

ఇదంతా కమ్యూనిజం విస్తరణను ఆపుచేయడానికే తాముచేస్తున్నట్లుగా అమెరికన్ అధ్యక్షుడు జాన్సన్ చెప్పుకుంటున్నాడు కాని వాస్తవం ఏమంటే గత శతాబ్దాలలో వలస దోపిడిని నాగరికత ముసుగులో సాగించినట్లుగానే, నయావలసవిధానానికి అమెరికన్ సామ్రాజ్యవాదులు "కమ్యూనిజం నిరోధమనే" ముసుగు వేసుకుని వియత్నాం ప్రజలపై దురాక్రమణ యుద్ధం సాగించుతున్నారు.

ప్రపంచశాంతి కాముకులందరూ వియత్నాంలో అమెరికన్ల దుండగాలను నిరసించుతున్నారు రోమన్ కాథలిక్ మతాధిపతి పోప్‌పాల్ వైతం వియత్నాంలో యుద్ధాన్ని ఆపుచేయాలనీ, శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని తమ సందేశంలో తెలిపారు

వియత్నాంలో తామూ శాంతిని కోరుతున్నట్లుగా ఒకవైపున అమెరికన్ పాలకులు చెప్తున్నారు, కాని రెండో వైపున మారణాయుధాలను, సాయుధ సేనలను మరింత ఎక్కువగా వియత్నాంకు పంపుతున్నారు. ఈ మధ్యనే బ్యాంకాక్ సమితి కార్యదర్శి ఉథాంట్‌ను వియత్నాంలో యుద్ధ విరమణకు కృషి చేయవలసిందిగా అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ కోరాడు. కాని అదే వారంలో మరికొన్ని సేనలను ఆదనంగా వియత్నాంలో దించారు అందుచేత అమెరికన్లశాంతి ప్రచారాన్ని కేవలం మోసపుఎత్తుగడగానే ఎంచవలసి వస్తోంది.

క్రిస్మస్ పండుగ సమయంలో యుద్ధ విరామానికి వియత్నాం జాతీయ విముక్తి సేనలకు అమెరికన్ దురాక్రమణ సేనలకు మధ్య అంగీకారం కుదిరింది. ఈ తాత్కాలిక ఒప్పందాన్నే కొనసాగించి, శాంతియుత పరిష్కారానికి ఉభయ పక్షాలు ప్రయత్నించాలని పోప్ పాల్ విజ్ఞప్తి చేశారు.

ఉత్తర వియత్నాం అధ్యక్షులు వియత్నాం ప్రజానాయకులు హోచిమిన్ అమెరికా ప్రజలకు క్రిస్మస్ సందేశం పంపుతూ "అమెరికా పశు బలానికి వియత్నాం ప్రజానీకం లొంగదని" స్పష్టపరచారు,

"మేము శాంతిని ప్రేమించుతాం కాని అది స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో కూడిన నిజమైన శాంతిగా వుండాలి" అని హోచిమిన్ ఎలుగెత్తి చాటారు. వియత్నాంలో దురాక్రమ యుద్ధాన్ని విరమించి, అమెరికన్ సేనలను ఉపసంహరించాలని కోరుతున్న అమెరికన్ పౌరులకు ధన్యవాదాలను తెలియజేశారు.

అమెరికా ప్రభుత్వం తమ దేశానికి పదివేల మైళ్ళ దూరానవున్న చిన్న దేశంపైకి తమ సాయుధ సేనలను పంపడమే దారుణం వియత్నాంలో ఏవిధమైన ప్రభుత్వం వుండాలో, ఏ సమాజ వ్యవస్థ వుండాలో అన్న సమస్యను పరిష్కరించుకునే హక్కు వియత్నాం ప్రజానీకానిది దాన్లో జోక్యం కలిగించు కోవడమంటే వియత్నాం ప్రజల సర్వం సహాధికారానికి ద్రోహం తలపెట్టడమే దురాక్రమణ యుద్ధాన్ని సాగించడమే కాగలదు

అందుచేత అమెరికన్ సేనలను తక్షణం వియత్నాంనుంచి ఉపసంహరించాలని కోరడమే ప్రపంచ శాంతిని కాంక్షించే ప్రజాస్వామ్య వాదులందరి తక్షణ కర్తవ్యం। క్రీస్తు బోధించిన శాంతి సందేశాన్ని గౌరవించే వారందరి ధర్మం నెరవేరే !!

ఉద్యోగులచే 'పనిబహిష్కరణ దినం' వాయిదా

బెంగాల్ లో

కలకత్తా, డిశంబరు 25

జనవరి 5 వ తేదీన జరపాలని నిర్ణయించిన 'పని బహిష్కరణ'ను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వోద్యోగుల అసోసియేషన్, యూనియన్ల సమన్వయ కమిటీ వాయిదా వేసింది,

కాని పశ్చిమ బెంగాల్ అంతటా ప్రదర్శనల ద్వారా, సభలద్వారా జనవరి 5 న 'అఖిల భారత బహిష్కరణ దినం'ను జరపటానికి నిర్ణయించారు.

ప్రభుత్వం ఇటీవల కలుగజేసిన సమస్యాలవల్ల మేము పని బహిష్కరణను వాయిదా వేస్తున్నామనీ, రాష్ట్ర ప్రభుత్వం తన అత్యాచార చర్యలను ఉపసంహరించుకోవాలనీ ఉద్యోగుల కోర్కెలపై ఉద్యోగుల సంఘాల కమిటీలతో ప్రభుత్వం చర్చించుటకు తాముసిద్ధమన్నామని సమన్వయ కమిటీ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో అన్నారు.

కొంతమంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపై ఎన్ని కేసులు ఉపసంహరించమనీ, మిగిలిన సమస్యలను చర్చలద్వారా పరిష్కరించమనీ తాము విజ్ఞప్తిచేస్తూ ప్రతిపాదన మూలకంగా కోరామని ఆ ప్రతినిధి తెలియజేశారు,

కాని రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరినే అవలంబిస్తున్నదనీ, సమన్వయ కమిటీ కమిటీ పరిస్థితినంతా సమీక్షించి తమ తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తుందని ఆ ప్రతినిధి అన్నారు.

ఇటీవల బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం డి. ఎ., ఇంటి అలవెన్సు పెంచడం మరికొన్ని సమస్యాలు కలుగజేసింది. ఈ సమస్యాలతో రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో 42 కోట్లు ఖర్చవుతుంది.

కాంగ్రెసు దుష్పరిపాలనను అంతం చేయడానికి అవసరమైన భౌతికపరిస్థితులన్నీ పరిపక్వమై ఉన్నాయి

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర ఎన్నికల ప్రణాళిక ఉద్ఘాటన

"50 కోట్ల భారత ప్రజల భవితవ్యం నాల్గవ సాధారణ ఎన్నికల మీద ఎంతగానో ఆధారపడి ఉంది భారతదేశం దుర్భర దారిద్ర్యాన్ని, వెనుకబడిన తనాన్ని వదల్చుకోవాలి భారత స్వాతంత్ర్యాన్ని సంపూర్తిగా బలపరచుకొని అజేయమైనదిగా చేసుకోవాలి ప్రజలకు సుఖమయ జీవితాన్ని సంప్రాప్తింప చేసుకోవాలి

ఈ కార్య సాధనకు దేశాన్ని కాంగ్రెసు ప్రభుత్వం పట్టించిన అపఖ్యాతికరమైన మార్గాన్ని విడిచిపెట్టాలి ప్రజల భౌతిక సాంస్కృతిక జీవిత అభివృద్ధిని సాధించగల మార్గాలను చేపట్టాలి, రానున్న జనరల్ ఎన్నికలు ఇట్టి నూతన మార్గావలంబనకు నాందీ ప్రస్తావన కావాలన్నదే మహోన్నత జాతి ముందు జీవితం ప్రతిపాదించిన సమస్య ఇది"

భారత ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రణాళిక ఇచ్చిన పిలుపు ఇది. ఈ ప్రణాళిక పూర్తిపాఠాన్ని నేటినుండి ధారావాహికంగా ప్రచురిస్తున్నాము.

స్వతంత్ర భారతదేశం గత మూడు జనరల్ ఎన్నికలలోనూ కాంగ్రెసుపార్టీనే అధికారపీఠానికి యెన్నుకొన్నది. ప్రజలకు చేసిన వాగ్దానాలను అన్నిహద్దులూ ఉల్లంఘించింది. చేసిన వాగ్దానాలను ఉల్లంఘించడం, తీయని కబుర్లు దుర్మార్గపు పనులు చేయటం కాంగ్రెసు పాలనా చరిత్రంతటా కనిపిస్తుంది. ఇక ప్రజల ఓటిమి నళించింది. దేశాన్ని అధోగతికి తీసికెళ్ళిన వారినంగతి రానున్న జనరల్ ఎన్నికలలో తేల్చాలని ప్రజలనుకుంటున్నారు; తిరిగి కాంగ్రెసును అధికారానికి పంపరాదనుకొంటున్నారు.

దేశ భవిష్యత్‌కోసం, కాంగ్రెసును అధికారంనుండి తొలగించాలి; దాని స్థానే ప్రజాస్వామిక, అభ్యుదయకర శక్తుల విస్తృత ఐక్యతకు ప్రాతినిధ్యం వహించే ప్రజాస్వామిక ప్రజా ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించాలి. అప్పుడే దేశ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమవుతుంది; అప్పుడే, కాంగ్రెసు దించిన ఊబినుండి దేశాన్ని ఉద్ధరించవీలవుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని తొలగించటకూ, జాతీయ ప్రజాస్వామిక విప్లవ పరిసమాప్తికి తగినపరిస్థితులు, ఇంతకుపూర్వంకంటె ఇప్పుడెంతో అనుకూలంగా మారుతున్నాయి. అతివాద ప్రజాస్వామిక శక్తులన్నిటి ఐక్యతను సాధించి. నేడగుపించే మహోన్నత ప్రజా చైతన్యాన్ని కృత నిశ్చయంతో ధైర్యంగా నడిపించగల నాయకత్వాన్ని ప్రసాదించటం తక్షణ కర్తవ్యం. 1967 ఫిబ్రవరిలో జరుగనున్న జనరల్ ఎన్నికలు వీరికి సవాలువంటిది. అవసరమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించి కాంగ్రెసును ఓడించుటకు ప్రజలు సాగిపోతారా ?

గత మూడు జనరల్ ఎన్నికలు జరిగిననాటి పరిస్థితులకు, నాల్గవ ఎన్నికలు జరుగుతున్న నేటి పరిస్థితులు పూర్తిగా భిన్నమైనవి, అతి క్లిష్టమైన ఆర్థిక పరిస్థితులు. త్వరితగతిని అభివృద్ధవుతున్న రాజకీయ సంక్షోభం దేశాన్ని ముంచెత్తుకున్న తరుణంలో ప్రజలు ఓటుచేయబోతున్నారు. బహుముఖ మార్పులు రావాలన్నదే ప్రజల ఆకాంక్ష అని స్పష్టంగా గోచరిస్తున్నది.

ఎన్నికల ముందు సంవత్సరంలో -1966 లో -రాజకీయ సమ్మెలు, బంద్‌లు అధిక సంఖ్యలో జరిగాయి తమ వేతనాలు, హక్కులు, జీవిత ప్రమాణాలు, వాటినిరక్షించు కోటం కోసం, కొట్లాది కార్మికులు, దేశవ్యాపితంగా రాజకీయ ఆర్థిక ఉద్యమాలను నడిపారు. మధ్యతరగతి ఉద్యోగులు, పెద్ద యెత్తున ఈఉద్యమాలలో పాల్గొన్నారు. దేశవ్యాపితంగా ప్రదర్శితమైన విద్యార్థి ఉద్యమంయందు క్రమశిక్షణ అనే అవరోధాలు కూలిపోవటం నేటి ప్రజా ఉద్యమ స్వభావంలో గమనించవలసిన ప్రత్యేకాంశం. బాల బాలికలకు తగిన విద్యావకాశాలు, చక్కని ఉద్యోగ వసతులు లభించి. రిపబ్లిక్ ఉత్సవ పౌరులుగా వారభివృద్ధికావటానికి కావలసిన అత్యవసర విద్యా సౌకర్యాల ఏర్పాటులో ఎంతో నిర్లక్ష్యం జరిగింది. ఈ న్యాయమైన కోర్కెల సాధనకు విద్యార్థి లోకం కాంగ్రెసు ప్రభుత్వ కోపాగ్నిని, దాని పోలీసుబలగాల తుపాకులను ఎదుర్కొన వలసి వచ్చింది.

గ్రామ సీమలలో అశేష రైతాంగం - భూమిలేనివారు ఉన్న భూమి ఎటూచాలనివారు-అసంతృప్తి చెందుతున్నారు. గ్రామీణ ప్రాంత కార్మిక వర్గంతోపాటు, వీరూ కొన్నిచోట్ల ఉద్యమాలు నడిపారు. నోరు మెదపకుండా కాంగ్రెసు పాలనా దౌష్ట్యాన్ని, అన్యాయాన్ని అనుభవిస్తే లాభంలేదు; వీటిని ఇంతకు పూర్వం కంటె పెద్ద యెత్తున ఉల్లంఘించటం, ప్రతిఘటించడం తప్ప మార్గాంతరంలేదని జీవితం ప్రజలకు బోధిస్తున్నది.

ప్రజల న్యాయమైన నిరసన ప్రదర్శనలు ఉద్యమాలు పోలీసుల హింసా కాండకూ, కాల్పులకూ గురికాక తప్పలేదు. న్యాయమైన ప్రజల నిరసనను అణచటానికై ఆఖరుకు సైన్యం కూడా రప్పించబడింది. ప్రజాఉద్యమ నాయకులనూ, కార్యకర్తలను వేలాది మందిని జైళ్ళలో పెట్టారు; ఆఖరుకు పార్లమెంటు సభ్యులు. శాసనసభ్యులుకూడా నిర్బంధాలకూ, అవమానాలకూ గురైనారు. అవసరం లేకపోయినా అత్యవసర పరిస్థితుల క్రిందే పాలన సాగుతున్నది; అర్డినెన్సులూ, నిరంకుశాధికార వర్గపు నిర్దేశాలు ఇతర ఎమర్జెన్సీ చట్టాలు రాజ్యం చేస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన పౌరహక్కులను తాత్కాలికంగా తొలగించి వాటిని కాలితో కాలరాచివేస్తున్నారు. బ్రహ్మరాక్షసివంటి దేశరక్షణ నిబంధనలు, ప్రివెంటివు డిటెన్షన్ చట్టము, ఇతర భద్రతా చట్టాలూ, నిర్బంధాలూ ప్రజాస్వామికాన్నె కప్పివేస్తున్నాయి. భారత పార్లమెంటరీ విధానాన్ని భగ్నపరుస్తున్నాయి.

గత జనరల్ ఎన్నికల తర్వాత, గడచిన ఐదు సంవత్సరాల కాలంలోనూ, జాతీయ జీవనంలో కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన ఘన కార్య మొక్కటీ లేదు. కోట్ల సొమ్ము ఖర్చు చేసినా మన వ్యవసాయం-ముఖ్యంగా ఆహారోత్పత్తి స్తంభించిపోయింది.

ప్రధానంగా మానవ కల్పితమైన కరువు, లేదా దాదాపు కరువు పరిస్థితి దేశాన్నావరించింది. బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాలలో ఇపుడు ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఈ ప్రాంతాలను కరువుకు గురైన ప్రాంతాలుగా ప్రకటించటానికి ప్రభుత్వం అంగీకరించటం లేదు. ప్రజలలో అధికులు పస్తులుంటూనో, లేక అంతకన్న కొంచెం మెరుగుగానో బ్రతుకుతున్నారు. నిరంతరాయంగా పంచవర్షప్రణాళికలు పరిపాలన సాగించిన తరువాత ఇట్టి ప్రజానీకానికి కనీస అవసరాలకు వలినంత ఆహారాన్ని కూడా అందించలేకపోవటం కాంగ్రెసు ప్రభుత్వ తీవ్రాపరాధం.

కాంగ్రెసు పాలనలో విదేశీ సామ్రాజ్యవాదులు భారత సంపదను కొల్లగొడుతూనే ఉన్నారు. ఈ దోపిడీకి మూలసాధనమైన విదేశీపెట్టుబడులు, దేశంలో నేడు 900 కోట్ల రూపాయలవరకూ ఉన్నాయి. ప్రతి సంవత్సరం పదుల కోట్ల రూపాయల దోపిడీ సొమ్మును బ్రిటిష్, అమెరికా గుత్త వ్యాపారులు స్వదేశానికి చేరవేస్తున్నారు. దీనికి తోడు, కాంగ్రెసు ప్రభుత్వం తెచ్చిన ఋణభారం ఉండనే ఉంది. క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశలలో భారతదేశం తెచ్చినంత అప్పును మరే దేశము తేలేదు. మన విదేశీ అప్పు-అత్యధికభాగం అమెరికానుండి తెచ్చినదే - నేడు రు. 5000 కోట్ల రూపాయలున్నది. దానిమీద వడ్డీ, ఇతర చెల్లింపులు మొత్తం సాలుకు వందకోట్ల రూపాయలు చెల్లించవలసివుంటుంది. ఈ ఋణభారం పెరగటానికి ప్రధానకారణం పి. యల్. 480 క్రింద అమెరికావద్ద పెద్దయెత్తున ఆహారధాన్యాలు కొనటం. ఇప్పటికే భారతదేశం ఈ కొనుగోలుకు రు. 2,500 రూపాయలు ఖర్చుచేసింది.

రూపాయి మారకం విలువ తగ్గింపువల్ల మన విదేశీ అప్పులు అమాంతంగా 57.5 శాతం పెరిగిపోయాయి. దీనితో దేశం దివాలాతీసే స్థితికి వచ్చింది. భారత ఆర్థిక వ్యవస్థకు అమెరికా బెదరింపులు, నయావలస విధానం అన్న ప్రమాదాలు ఎదురౌతున్నాయి.

ఈ ప్రభుత్వం, పరిక్రమలు సక్రమంగా నడిచేట్లు చేయలేక పోతున్నది. ఘోర రైలు ప్రమాదాలు అధికమౌతున్నాయి. ఈ విధంగా రవాణా అరాచక స్థితిలో పడింది.

జాతీయ ఆదాయం పెరుగుదల రేటు పడిపోయింది: తలసరి జాతీయ ఆదాయం పెరుగుదల రేటు మరికొంచెం పడిపోయింది. ఆకాశాన్నింటటానికి రాకెట్లతో పోటీపడుతూ పరుగులుదీస్తున్న ధరలవల్ల రూపాయి విలువ విపరీతంగా తగ్గిపోయింది. అధిక పన్నుల భారంతో ప్రజల వెన్ను విరుగుతోంది. కోటీశ్వరుల సంపదలు నింపటం, నిరంకుశాధికార ప్రభుత్వ యంత్రాంగాన్ని మేపటం కాంగ్రెసు ప్రభుత్వ విధానం కావటం చేత సహజంగానే ధరలు పెరిగాయి. సామాన్యుని మీద పన్నుల భారమధికమైంది. సామాన్య ప్రజల దోపిడీ ఒక వంక సాగుతుంటే, అదిగే నాదుడు లేకుండా ప్రభుత్వ సొమ్ము దుబారా అవుతున్నది.

కాంగ్రెసు ప్రభుత్వం అవినీతికి ఆలవాలమయింది, కాంగ్రెసు మంత్రులకూ, నాయకులకూ, బిర్లా తదితర వ్యాపార కుటుంబాల వారికి, లంచగొండితనంమీద బ్రతికే అవినీతిపరులైన అధికారవర్గాల మధ్య ఏర్పడిన అపవిత్రకలయికే. అవినీతి, లంచగొండితనం విపరీతంగా పెరగటానికి కారణభూతమైంది. పంజాబులో కైరాన్, ఒరిస్సాలో బిజూ పట్నాయక్, కేరళలో శంకర్, జమ్మూ కాశ్మీరులో గులాం బక్షీ. (వీరంతా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా పని చేశారు.) జయంతీషిప్పింగ్ కంపెనీ, అమీంచంద్ ప్యారీలాల్, రాంరతన్‌గుప్తా కుటుంబ వ్యవహారాలపై వెలువడ్డ అధికార విచారణ రిపోర్టులు. కాంగ్రెసు ప్రభుత్వ అవినీతికి తిరుగులేని నిదర్శనలుగా నిలబడ్డాయి.

అధికార కాంగ్రెసు పార్టీలో ముఠాలు ఏర్పడ్డాయి. ప్రతి ముఠా తమంటే-తాము పైకి రావాలన్న తాపత్రయంలో కుమ్ములాడు కొంటున్నాయి. పంచవర్ష ప్రణాళికల నిధులను స్వార్థానికి వినియోగించుకోవడం, తమ అనుయాయులైన బూర్జువా-భూస్వామ్య వర్గాలను కోటీశ్వరులుగా చేయటమే వారి ధ్యేయం. ప్రతి మంత్రిత్వశాఖ అరాచకంగావుంది. అంతర్గత ద్వేషాలూ, అవినీతితో అది కుళ్ళిపోయింది. కాంగ్రెసు పార్టీ, కాంగ్రెసు ప్రభుత్వమూ పరువు ప్రతిష్ఠలను కోల్పోయాయి. ప్రజలను భయభ్రాంతులను చేయాలన్న ప్రయత్నం సాగటంలేదు, కాంగ్రెసు ప్రభువులు ఇన్ని సంవత్సరాలుగా అభివృద్ధినిరోధక గుత్త పెట్టుబడిదార్లను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఇప్పుడు అమెరికా సామ్రాజ్యవాదులకు ఎన్నో మినహాయింపులు ఇస్తున్నారు. రూకమారకం విలువతగ్గింపు, ఈ సంతృప్తి పరచే ధోరణికీ, లొంగుబాటు తత్వానికీ పరాకాష్ఠ. దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత జరిగిన దేశద్రోహాలలో కెల్ల ఇది అతి హేయమైనది.

రూక మారకం విలువ తగ్గింపు ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదు. పైగా అది సంక్షోభాన్ని తీవ్రతరం చేసింది. దేశానికి తీవ్రతరమైన కష్టాలను కొనితెచ్చింది. అమెరికా సామ్రాజ్యవాదుల ఆజ్ఞలకు తలవంచి కాంగ్రెసు పాలకులు రూక విలువను తగ్గించటంవల్ల వారు (సామ్రాజ్యవాదులకు) దాసోహం ఇనుమడించింది. వారికి మరికొంత ధైర్యం వచ్చింది. అందుచేతనే ఈ సామ్రాజ్యవాదులు నయా వలస విధానమన్న కాడిని మన మెడలమీద వేయాలన్న ప్రయత్నాలను తీవ్రతరం చేశారు.

ప్రజల ఆకలిని ఆధారంగా చేసుకుని మన ఆర్థికవ్యవస్థ కీలకాంశాలను స్తంభింపచేయాలనీ, నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారు. మన స్వాతంత్ర్యాన్ని నాశనం చేసి ప్రపంచ ప్రజాసీకం ముందు మన దేశాన్ని అవమానించాలని చూస్తున్నారు. దేశీయ వ్యవహారాలలో అమెరికా జోక్యం ఆందోళన కలిగించే స్థాయికి చేరుకున్నది. మన స్వాతంత్ర్యానికి ప్రమాదం ఏర్పడింది.

అతిక్లిష్టతరమూ ప్రమాదకరమూ అయిన నేటి పరిస్థితులకు అధికారంలో ఉన్న కాగ్రెసు పార్టీయే తప్ప మరెవ్వరూ బాధ్యులు కారు. వచ్చే ఎన్నికలలో ఈ కాగ్రెసుపార్టీని ఓడించకపోతే దేశానికి భవిష్యత్ లేదు. ఈ పార్టీని ఓడించి, దీని ప్రభుత్వాన్ని అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ తొలగించాలి. రాజ్యాధికారాన్ని భారతీయ గుత్త పెట్టుబడి దారులకూ, భూస్వాములకూ, సామ్రాజ్య వాదులకూ వ్యతిరేకంగా ఉపయోగిస్తూ, ప్రజల జీవన పరిస్థితులను అభివృద్ధి చేస్తూ, ప్రస్తుతం విషాద స్థితిలో ఉన్న దేశాన్ని ఉద్ధరించి నిరంతరాయంగా సాగిపోలేయిన అభివృద్ధి మార్గాన్ని పట్టించగల ప్రజాస్వామిక, అతివాద పార్టీల సంకీర్ణ ప్రభుత్వాలను వీటి స్థానే ఏర్పాటు చేయాలి. దేశానికీ, ప్రజలకూ నేడుచేయాలన్న ఉన్నతాశయంతో ఏర్పడే ఇట్టి ప్రజాస్వామిక ప్రభుత్వం దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించి బలపరచుతుంది. దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేసి, సైనిక బలాన్ని అధికం చేయగలుగుతుంది. దేశ పరిస్థితులను చక్కదిద్ద గలిగిన ప్రభుత్వమే ప్రపంచశాంతి, ప్రజాస్వామికం స్వాతంత్ర్యం వలస వ్యతిరేక విధానాల నిర్వహణలో ఉచిత పాత్రను నిర్వహించగలదు. ఈ విధంగా మాత్రమే నిజమైన జాతీయ పునర్వికాస ప్రవాహానికి కూటాలు తెరువ వీలవుతుంది.

2

కాంగ్రెసు నాయకులు కూడా ఒప్పుకోక తప్పనంతగా కాంగ్రెసు ప్రభుత్వం విఫలమైంది. అప్పుడప్పుడూ వీరు ప్రదర్శించే ఆత్మవిమర్శ, చేసే వాగ్దానాలు ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని భద్రపరచుకోవాలని చేసేవే. ఈ వైఫల్యాలన్నిటికీ కారణం తానుసరిస్తున్న విధానాలేనని కాంగ్రెసు నాయకులు అంగీకరించరు. పైగా, పరిస్థితి తమ అదుపులో లేకపోవటం, లేక ప్రజల ఉదాసీనభావమో, ప్రతిపక్షాల ప్రతిబంధకాలో వీనికి కారణమని చెబుతుంటారు.

మన ఆర్థికవ్యవస్థ సంక్షోభం తీవ్రతరమైన కొలదీ, దానిని పరిష్కరించటలో పెట్టుబడిదారీ విధానాలు విఫలమైన కొలదీ, ధరలు పెరుగుతున్నకొలదీ, సరుకుల కొరత అధికమైనకొలది, ఈ వైఫల్యాలకు తాము బాధ్యులం కామని కాంగ్రెసుపార్టీ, దాని మంత్రిత్వ వాణి చెబుతూ వుంటాయి. కాంగ్రెసు ప్రభుత్వ అవసవ్య పాలనా లోపాలకు ఎదో ఒక కారణం చెబుతూ ఉంటారు. పైగా తమ పార్టీ తమ ప్రభుత్వం మూడు ఘనకార్యాలను సాధించినట్లు చెప్పుకుంటారు. ఈ యెత్తులు నేడెవరినీ మోసగించలేవు.

పొరుగు దేశాలు రెంటితో యుద్ధం చేయవలసి రావటంచేత, ధరల పెరుగుదల, అధికపన్నులు, ఆహారం తదితర నిత్యజీవితావసర సరుకుల కొరత అనివార్యమైనదని చెప్పి, కాంగ్రెసు పాలకులు సమర్థించుకోవడానికి విఫల యత్నం చేశారు. ఈ రెండు యుద్ధాలూ దేశ ఆర్థిక వ్యవస్థ మీద విపరీత భారాన్ని వేశాయని ఉత్పత్తి క్రమాన్ని తారుమారు చేశాయని కాంగ్రెసు పాలకులు చెబుతారు.

ఇది రెండోది: గత రెండు సంవత్సరాలుగా దేశ వ్యాపితంగా వర్షాభావ స్థితి ఏర్పడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అందుచేత సుఖాల ప్రాంతంలో ప్రజలు బాధలకు గురి కావలసి వచ్చిందని వాదిస్తారు.

మూడవది; ఆశించినంత విదేశీ సహాయం అందలేదని మొత్తుకుంటారు.

కాబట్టి వీరి దృష్టిలో ప్రస్తుత సంక్షోభానికి మూలకారణం విదేశీ దురాక్రమణదారుల ఆగ్రహం; భగవంతుని ఆగ్రహం; దాలరుపైగల ఆగ్రహం; అంతేగాని కాంగ్రెసు విధానాలుమాత్రం కాదు. ఈ ప్రముఖ ఆగ్రహాలకూ కాంగ్రెసు ప్రభుత్వం ఎలా బాధ్యత వహించగలదు, అని వాదిస్తారు కాంగ్రెసు నాయకులు.

ఈ కథమ్మ కథలన్నీ సంపూర్తిగా దొంగ కబుర్లు. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల బాధలకూ ఇవి ప్రధాన కారణాలు కావు.

మనమీద జరిగిన రెండు యుద్ధాలూ ఒక్కొక్కటి నెలపాటే జరిగాయి. పైగా యుద్ధరంగం దేశంలోని కొన్ని నిర్ణీత ప్రాంతాలకే పరిమితమై ఉండిపోయింది.

ఈ రెండు యుద్ధాలవల్ల మన జాతీయ వనరులు మరొక దారికి మళ్ళించ వలసి వచ్చిన మాట మాత్రం నిజమే. గత ఐదేళ్ళ కాలంలోనూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రజల నుండి సేకరించారు. ఇందులో మూడు వేల నాలుగు వందల కోట్ల రూపాయలు మాత్రమే రెండేండ్లలో రెండు యుద్ధాలకూ ఖర్చుచేశారు. అందుచేత ప్రస్తుత సంక్షోభానికి కారణం యుద్ధాలని చెప్పటానికి వీలు లేదు. అసలు దేశీయ ఆర్థిక వ్యవస్థ తన స్థితిమత్వాన్ని కోల్పోయింది. ఈ స్థితిలో వచ్చిన రెండు యుద్ధాలు దాన్ని మరింత కల్లోల పరచాయి. తన విధానాల వైఫల్యాన్ని కిప్పి పుచ్చుకొనుటకు చైనా, పాకిస్తాన్ల తోడి సంఘర్షణ ఫలితాలను కాంగ్రెసు ప్రభుత్వం గోరంతను కొండంతలుగా చెప్పు కొన్నది. పరిమాణంలో ఈ రెండు యుద్ధాలు బ్రిటిష్ యుద్ధంలోగాని, బెర్లిన్ యుద్ధంలోగాని పది లక్షలంతు కూడా ఉండదని కాంగ్రెసు నాయకులకు బాగా తెలుసు.

వర్షాభావంవల్ల దేశంలో కరువు పరిస్థితులేర్పడిన మాటనిజమే. దాని పూర్వాపరాలను భగవత్ సృష్టిగా వివరించటంవల్ల లాభంలేదు. కనీస పరిమాణపు రేషన్ దేశంలో ప్రజలందరకూ పంచటానికి తగిన ధాన్యం దేశంలో ఉన్నది. ఇంతకు పూర్వం సంవత్సరాలలో పంటలు కూడా బాగా పండాయి. ఆ ధాన్యాన్ని ప్రభుత్వం ప్రొక్యూర్‌చేసి విల్లచేయకుండా, దాన్ని అధిక లాభాపేక్షపరులూ, దొంగ వ్యాపారుల చేతికి పోనిచ్చింది. ఈ వర్గానికెపుడూ గుత్త వ్యాపారస్తుల బ్యాంకులు మద్దతునిస్తున్నాయి. ఈ సంపు వ్యతిరేక నేరాన్ని కాంగ్రెసు పాలకులు పలు విధాల ప్రోత్సహించారు. ఈ కరువు, మరణాల వ్యాపారులు అన్నార్తులైన ప్రజలకూ, ఆహారానికి మధ్య సైంధవులుగా నిలిచారు. ప్రజల పస్తులకు సమాధానం చెప్పుకోవలసింది నిర్దయలైన దేవుళ్ళ కోపం కాదు; ధనరాక్షసుల తీరని దాహం: కాంగ్రెసు ప్రభుత్వ దేవుళ్ళు.

పశ్చిమ దేశాలనుండి తగినంత సహాయం రాకపోవడం అనేది యాదృచ్ఛికంగా జరిగిందికాదు. ఊహించనట్టిదీకాదు, అమెరికా ప్రత్యేక ఆర్థిక 'సహాయం' మీద ఆధారపడినందుకు దేశం చెల్లింపవలసి వచ్చిన ప్రతిఫలమిది. ప్రస్తుతపు విదేశీ మారక ద్రవ్యపు కొరత, వాగ్దానం చేయబడిన పశ్చిమదేశాల 'సహాయం' లభించకపోవటానికి కాంగ్రెసు విధానాలే కారణం. అమెరికా సామ్రాజ్యవాదులనూ, ఇతర సామ్రాజ్యవాద గుత్తపెట్టుబడిదారులనూ వలలో వేసుకోటానికే, దేశీయ గుత్తవ్యాపారుల అపార లాభతృష్ణను తీర్చటానికి కాంగ్రెసుప్రభుత్వం జాతి ఆత్మ గౌరవాన్నే కుదువబెట్టింది. స్వయం సమృద్ధి సాధన మార్గాన్ని విస్మరించి అటువంటప్పుడు విదేశీ ఆర్థిక సహాయం రావటంలో ఏర్పడిన సంక్షోభ పరిస్థితులు అదుపుతప్పడంవల్ల వచ్చిందని కాంగ్రెసు ప్రభుత్వం ఎలా సమర్థించుకోగలదు ?

సామ్రాజ్యవాదుల సహాయాన్నిగూర్చి భారత కమ్యూనిస్టుపార్టీ ఎప్పుడూ హెచ్చరిస్తూనే ఉన్నది. పెట్టుబడిదారీ విధానాల్ని పరిణయమాడిన క

20 ఏళ్ల అనుభవంతో 'కాంగ్రెస్‌సోషలిజం' పనబట్టి బయలుయింది

కోటీశ్వరుల అడుగులకు మడుగులొత్తే దాన్ని కడిచాలని వినుకొండసభలో మక్దుంవిజ్ఞప్తి

రైతులు, కార్మికులు, యన్.జి.వోలే కాక పోలీసులుకూడా ఆందోళనకు పూనుకొనేలా చేసిన దుష్పాలనపై ఖండన

[విశాలాంధ్ర విలేకరి]

ఫనుకొండ, డిసెంబరు 23

20 సంవత్సరాల పరిపాలనానుభవంవల్ల ప్రజలకుకాంగ్రెస్ సోషలిజంలోని పస ఏ పాటిదో తెలిసివచ్చినందున దానినికి ఓడించడానికై పూనుకోవాల్సి ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ మక్దుం మొహిద్దిన్, వినుకొండసభలో విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు అభ్యర్థుల విజయానికై ఆయన ప్రజలకు మనవి చేశారు.

తొలుత స్థానిక నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ శివయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

1952 లో కమ్యూనిస్టుపార్టీ గెలిచినందునే ప్రజా వ్యతిరేక చట్టాల్ని ఎదుర్కొని ప్రజలపై అధికపన్నులు పడకుండా పోరాడినాము. కాని 1955 లో మేము ఓడిపోయినాము. మరల 1962 లో ప్రతిపక్షం తక్కువ సీట్లను సంపాదించినందునే పన్నులు అధికంగా పడి, ధరలు రోజులోజులు పెరిపోయి ప్రజా జీవితం మరీ దుర్భరంగా తయారైంది. దేశమంతటా ప్రతిరాష్ట్రాలలో రైతులు, కూలీలు, ప్రభుత్వోద్యోగులు. అఖరికి పోలీసులుకూడా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుపుచున్న ఈ తరుణంలో కమ్యూనిస్టుపార్టీ చీల్చబడిమార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీఅని వేరే పార్టీపెట్ట బడింది. అవిధంగా భారత కమ్యూనిస్టుపార్టీకి పోటీ పెట్టుచున్నారు. ఇది కాంగ్రెస్‌ను గెలిపించటం కూడా కేరళలో కుదిరిన ఒప్పందం యిచ్చుట ఎందుకుకుదరలేదో అర్థం కాకుండా వున్నది. దీనినిబట్టి వారు కమ్యూనిస్టుపార్టీని దెబ్బతీయాలని నభకం వేసుకున్నారని స్పష్టమగు చున్నది. గుంటూరుజిల్లాలో మేము 7 సీట్లకు పోటీ చేస్తుండగా మార్క్సిస్టుపార్టీవారు దాదాపు అన్ని సీట్లకు పోటీపెట్టుచున్నారు. ఉభయ కమ్యూనిస్టుపార్టీలు పోటీపడితే కాంగ్రెసు గెలవటం ఖాయం. వారు మమ్మల్ని రివిజనిస్టులంటే మేము వారిని డివిజనిస్టులని, విలువ దోవటం లేదు. మాకు సిద్ధాంతం నీతి వున్నది. మేము కాంగ్రెసు వ్యతిరేకంగా ఓటు వేయమని చెప్తుతాము. గనుక ఈ తరుణంలో ఐక్యంగా పనిచేయుటే ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు మేలని మరొక్కమారు ఆలోచించుకో వలసిందిగా మార్క్సిస్టుపార్టీ వారిని కోరుచున్నాను".

కాంగ్రెసు మంత్రులకు పోటీ పెట్టని మార్క్సిస్టులు

ఆర్.టి.సి. కార్మిక నాయకుడు శ్రీ సుధాకర్ యిలా అన్నారు:

"1962 ఎన్నికల్లో ప్రజల్లో ఉత్సాహంగా వున్నది. 20 సంవత్సరాల కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనవల్ల, కమ్యూనిస్టుపార్టీ చీలినందువల్ల ప్రజల్లో నిరుత్సాహం జయలు దేరింది. కాని ప్రజలు గుచరత్రాన్ధతతో ఈ ఎన్నికలలో పాల్గొనాలని కోరుచున్నాను. బెంగాల్లో కాంగ్రెస్ మంత్రులకన్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులైన హిరేన్ ముఖర్జీలాంటి వారికి మార్క్సిస్టు పార్టీవారు వోటేపెట్టుతున్నారు. కాంగ్రెస్ మంత్రులకు మాత్రం పోటీ పెట్టుటలేదు. ఇదేనా అతిమానుషం? గుంటూరుజిల్లాలో కమ్యూనిస్టుపార్టీ వారికి 2 సీట్లకి మాత్రమే అర్హతవున్న దన్నారు. ఈ జిల్లాలో స్వతంత్రపార్టీ రెండవదని తరువాత మూడవపార్టీ మా పార్టీయని వారు నిర్వచించినారు. ప్రజల మీద నమ్మకం వున్నందునే మేము పరిమితంగా సీట్లు ప్రకటించినాము. గనుక ప్రజలే దొరవతీసుకొని ఐక్యతకొరకు పాటుపడవలసిందిగా కోరుచున్నాను."

శ్రీ మక్దుం ప్రసంగం

తర్వాత శ్రీ మక్దుం మొహిద్దీన్ యిలా ఉపన్యసించారు:

"నేను విదేశీ భాషలో మాట్లాడుచున్నందుకు విచారించుచున్నాను. నాకు తెలుగు ఉపన్యసించడమురాదు. కనుక మన్నించవలసిని కోరుచున్నాను. 20 సం॥ క్రితం నేను యిక్కడికి వచ్చినాను. మరల యిప్పుడీ అవకాశం దొరికినందుకు సంతోషించుచున్నాను. నేను తెలంగాణా పోరాటాలలో యిక్కడికి రహస్యంగా వచ్చాను. ఆయుధాలను దక్కుపు నేకరించే కార్యక్రమంపై ఇప్పటికి వచ్చాను. ఇప్పుడు నైజాం పరిపాలన లేదు. నైజాం వ్యక్తిగా వున్నాడు. స్వాతంత్ర్యం వచ్చింది. విశాలాంధ్ర వచ్చింది. 1947 నుంచి స్వతంత్రంగా జీవించుచున్నాము 20 సం॥ల నుంచి కాంగ్రెస్ పరిపాలనక్రింద జీవించుచున్నాము. మేము కమ్యూనిస్టులంగా కాంగ్రెస్‌లో వుండి పోరాడినాము ప్రజలకు భూపంపిణీ, మేము, గిట్టి, కొరత తీరుచుంటిని. మంచి పేర్లు లభించుచుంటిని కాంగ్రెస్ చెప్పింది. ప్రజలు కన్న కలలు సఫలం కాలేదు. ఇప్పుడు ఎక్కడ చూచినా కాస్త్రీయతనుంచి కన్యాకుమారి వరకు. గుజరాత్ నుంచి కలకత్తా వరకు. ప్రజలు. రైతులు. కూలీలు, విద్యార్థులు. ఉపాధ్యాయులు, ఎన్.జి.ఓలు. కనుక పోరాటమైనా బంద్ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈరోజు 'భారత్ బంద్'కు తయారవుచున్నారు. దేశం అభివృద్ధి యగుచుండాలి ఇదేనా? నైజాం నాయకత్వంక్రింద కొన్ని పథకాలు నిర్మించబడ్డాయి. దేశంలో ప్రజాస్వామ్యం, పారిశ్రామికీకరణ ఫలితాలు, మహాజనం పథకాలు, ప్రజలు కూడా. అలేని పథకం, ఏ పరిస్థితులు సైనిక ఒడంబడికలో చేరకుండా వుండుట అనునవి ప్రతిపాదించబడ్డాయి.

అమెరికా ఒత్తిళ్ళకు లొంగుతున్న ప్రభుత్వం

మేము నెహ్రూను గౌరవించుతాము. నెహ్రూ దేశస్వాతంత్ర్యాన్ని కాకట్టుపెట్టాడని మాకున్నమ్మకమున్నది. అందుకు అమెరికా ట్రాన్సిమీటర్ విషయంలో దేశానికి రాగల ప్రమాదాన్ని కమ్యూనిస్టు పార్టీ ఎత్తి చూపించినపుడు పెంటనేదాన్ని రద్దు చేయించినారు. నెహ్రూ తరువాత అమెరికా ఒత్తిళ్ళకు లొంగుతున్నది ఈ ప్రభుత్వం. సామ్రాజ్యవాదులకు లొంగుకున్నదనుటకు రూపాయి విలువ తగ్గించటమే కారణం ఇది అమెరికా కోరిక మేరకే జరిగింది. నాగార్జున ప్రణాళిక పెట్టుబడి కొరకని చెప్పినారు. మనంతోటుకో బడినారు. ఈ రూపాయి విలువను తగ్గించుచున్నప్పుడుపార్లమెంటుకు తెలియకుండాప్రజాస్వామ్యాన్ని నిలువుగా బూసి చేసినారు. మన విలువ పోయింది. పి. ఎల్. 480 క్రింద గోధుమలు ఆహారపదార్థాలు నిలిపినారు, ఈ 20 సం॥ ల నుంచి ఈ ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానాన్ని అమలుపరుస్తూ సామ్రాజ్యవాదులకు అడుగులకు మడుగులొత్తుచున్నది.

కాంగ్రెసు సోషలిజంలోని అసలు పస

1955 కాంగ్రెస్‌వారి సోషలిజం తెస్తానని తీర్మానించింది. బ్లాక్‌మార్కెట్ అభివృద్ధి యగుట సోషలిజమా? తలసరి ఆదాయం 34 రు. లుండుట సోషలిజమా? ప్రజలు రోజురోజుకు దరిద్రులగుట, విద్యాప్రమాణాలు దిగజారుట, యివేనా సోషలిజం? ధనికులు ధనికులగుచున్నారు, పార్లమెంటులో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థియైన యం.ద్రజక్ గుప్తా జాతీయ అభివృద్ధి ఏమైనదని నెహ్రూని ప్రశ్నించితే నాకు తెలియదన్నారు. ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్తయైన మహాల్ నోబిస్ అనే అయనతో ఒక కమిటీవేస్తే ఆకమిటీదేశమంతా తిరిగి జాతీయ ఆదాయం 50% 10 మంది కోటీశ్వరుల చేతులోకి పోవుచున్నదని తేల్చినారు, వారే తాతా బిర్లా, దాల్మియా, వాల్‌చంద్, స్యాబీల్‌లు. వారికి స్వాతంత్ర్యానికి ముందు 2 కోట్లు ఆస్తిపుంటే యిప్పుడు 300 కోట్లువరకు ఆస్తి వున్నది. వీరిచేతుల్లో ఫ్యాక్టరీలు, బ్యాంకులువున్నవి. వీరుబ్యాంకుల్లో 47 కోట్లు పెట్టుబడి పెట్టి ప్రజలవద్ద 2000 కోట్లు వసూలు చేసినారు. ఈ డబ్బుతో వారు షేర్లు కొనుగోలు చేస్తున్నారు. వారి చేతుల్లో పేపర్లున్నాయి, ఈ పేపర్లతో ప్రభుత్వానికి బురా పట్టుచున్నారు. హిందూస్థాన్ టైమ్సు. బిర్లావారి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ గోయంకావి. ఇవి సోషలిజాన్ని వ్యతిరేకిస్తున్నవి. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నవి. ఇంకా దేశంలో లెక్కలేనంత గుప్త ధనం వున్నదని టి.టి. కృష్ణమాచారి. నందా మొదలైనవారు చెప్పినారు. ఈ గుప్త ధనం 3000కోటినిఅంచనా. ఆ డబ్బుతో రాజకీయ నాయకుల్ని కొంటున్నారు. నందా ఒక కోటీశ్వరుడి చేతుల్లో 40 మంది పార్లమెంటు కాంగ్రెస్‌సభ్యులున్నారని చెప్పినారు. మరతావారి రికెంబరున్నారో? మనరాష్ట్రంలో సంజీవరెడ్డి కొంతకాలంక్రితం నిధులు వ్యతిరేకి. అప్పుడు మేము సంతోషించాము. కొద్దిరోజులకు నిధులు నీళ్ళుపు కాగితం మిలను నిధులు యిచ్చినాడు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు రాజమండ్రి పేపరు మిల్లును నిధులు యిచ్చినారు.

ఎన్నికలకున్న ప్రాముఖ్యం

ఇప్పుడుజరిగేఎన్నికలకు చాలాప్రాముఖ్యం వున్నది. కాంగ్రెస్ విధానాలు సంక్షోభంలో పడ్డవి. గనుక అమెరికన్ సామ్రాజ్యవాదులు ఈ ఎన్నికల మీద ఒక కన్నువేసి నిరీక్షించుచున్నారు. అమెరికన్లకు భారతదేశంలో నియంత్రణలో అమెరికా వారి వర్గాలను సమర్థించే ప్రభుత్వంకావాలి. అలేన విధానం పార్లమెంటరీకరణను వదలి, ఖుర్చి సమస్యలు ఉత్పత్తి చేసే ప్రభుత్వం మన దేశంలో కావాలి. మన తాతా బిర్లా, దాల్మియా కూడా ఈ విధానాలనే కోరుచున్నందునవారందరు కలసి ప్రస్తుత కాంగ్రెస్‌పార్టీలో వ్యతిరేకి గనుక మీనన్‌కు సీటు నిరాకరించారు. అందులో వారి పాత్ర స్పష్టముగా కనబడుచున్నది.

అందుకే అమెరికాకు ఫస్టుక్లాస్ ఏజంటుజనయస్ కె.పాటిల్,అమెరికాకో,కాబోయే ప్రధానిగా పోగడబడ మురార్జీ ఈ యిద్దరు మేనన్‌కు టిక్కెట్టు యివ్వకుండా చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఇంచిమాగాంధీ ఏమి చేయలేకపోయినది. ఇది ఈనాడు దేశంలో కాంగ్రెస్ నాయకత్వంపోకడ.

ప్రతిపక్షాల ఐక్యత నేటి ముఖ్యావసరం

మనరాష్ట్రంలో ప్రతిపక్ష సభ్యులు 100 మందిదాకా వున్నారు. ఈ ఆర్థిక సంక్షోభం గారంగావున్నది. ఈ తరుణంలో రాజకీయ సంక్షోభం బయలుదేరినది. అందువల్లనే యిప్పుడు ప్రతిపక్షాలకు ఎక్కువ ఐక్యత అవసరము. ఇప్పుడు బియ్యం 81 పైసలకి 1.81 పైసలకు అమ్ముచున్నారని తెలిసింది. గుంటూరు జిల్లాకు ధాన్యాగారమని పేరు. నిమ్నోద్యోగంహమాలు ఎక్కువగా నున్నది, దీనిని పరిష్కరించుటకు ప్రభుత్వం కేవలం సంతాన నిరోధంపై ఆధారపడి బూపులు తగిలించుకోవుని ప్రచారం చేస్తున్నది. గనుక ప్రజలు ఈ తరుణంలో కాంగ్రెస్‌కే లూవ తగిలిస్తే వారి పొట్టలో నుంచి ఈ ఆవినీతి పుట్టదు. కనుక యిప్పటి కమ్యూనిస్టు అభ్యర్థియైన శ్రీ వి. వి. శివయ్యను గెల్పించవలసిందిగా ప్రార్థన."

తదుపరి శ్రీ పూలసుబ్బయ్య ఉపన్యసిస్తూ పిబ్రవరి నెలలో మరల పనం మన ఓటు హక్కును వినియోగించు కునేరోజు వస్తున్నదని, ప్రభుత్వమును ఎదిరించుటకై ప్రతిపక్షీయులను ఎక్కువమందిని గెలిపించవలెనని కోరాడు. తాము పోరాడినందువల్లనే ఆహార కార్పొరేషన్ ఏర్పాటు జరగన్నారు. కాని నేడు ఎక్కువధరకు అమ్మించుచున్నారని వివరించారు.

ఆయన యింకా యిలాఅన్నారు:

"2సం॥ల క్రితం హుస్నాబాద్‌పురంలో 400 బస్తాలు బ్లాక్ చేయాన్న వారిపై చర్యతీసుకోకుండా ప్రజలను కాల్చి ఒకరిని పొట్టనపెట్టుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మీ ఓటు ద్వారా ఓడించాలని కోరుచున్నాను. (పూర్ధ్రుడులు)కాయంబ్ వట్టాల్ని విడదీయుటంకే డబ్బులేదన్న ప్రభుత్వం ఎన్నికల్లో డబ్బు కుమ్మరించుకున్నది మరి ఈ డబ్బు ఎక్కడి నుంచి వస్తున్నదో ప్రజలుగమనించాలని కోరుతున్నాను. అంధ్రుల హక్కు బన విశాలాంధ్ర ఏర్పడినదో ఆ రోజుల్లో 1940 లో జరిగిన ఈ పోరాటానికి చరిత్రాత్మకమైన ప్రాముఖ్యత కలదన్నారు. ఇది ఆంధ్ర ప్రజల పోరాట చరిత్రలో సువర్ణాక్షరాలలో లిఖింపబడి వుండన్నారు. సాగుచేస్తున్న భూములనుంచి దేదఖలుచేసి, గ్రామాలకు తరుమబడ్డారని ప్రయత్నించిన నైజాం ప్రభుత్వ జన్మాత్ అధికారుల గుర్తి దర్పాలు,దౌర్జన్యాలాంటివ్యతిరేకంగాసాగిన పోరాటాన్ని అమర వీరుడు శ్రీ కుమరం భీము వీరోచితంగా ననిపించారని తెలిపారు. ఈ పోరాటములో నైజాం ప్రభుత్వపు తుపాకి గుండ్లకు ఇంకా 10 మందివీరోచితులు శ్రీ భీము వీరమరణం పొందినారన్నారు.

జిల్లాపైకు సంఘ కార్యదర్శి శ్రీ పి. నర్సయ్య అధివాసులు అందరు అమరవీరుడు భీము చూపిన బెలుగు బాటలోనడిచి, సంఘటితంగా తమ హక్కులకై పోరాడాలని ఉపన్యసించారు.

శ్రీ కుమరంభీమ్. మరియు సంగంపటేల్ ప్రభృతులు గూడ ఉపన్యసించారు.

సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రైవేటు పాండ్రీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 23

ఆహార కొరత దృష్ట్యా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వ్యయాన్ని తగ్గించుకోవటానికి పూనుకోవటం వల్ల, ధరల పెరుగుదల నివారణకు కొంత తోడ్పడేటట్టు వాస్తవమే అయినా ఈ ధరల వల్ల దేశంలోని లుంబనీరింగ్ పరిశ్రమలు తీవ్రమయిన ఇబ్బందిని ఎదుర్కొంటున్నవని పీహెచ్.సెంగార్ రాష్ట్రాలలోపర్యటించిన పి.టి.ఐ. విలేకరి వ్రాస్తున్నారు. కొన్నిపరిశ్రమలు మూతబడేపరిస్థితిలో వున్నాయి. కొన్నింటిలో లే-ఆఫ్‌లు, ఆలస్యాలు జరుగుతున్నాయి. మరికొన్నింటిలో మూడో షిఫ్టు పని మానివేశారు.

32 వ అంతర్జాతీయ పౌండ్రీ మహాసభ సందర్భంలో మహాసభ ప్రతినిధులతోపాటు తాను కూడా చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్సు, కుమర్‌డుబి. స్పన్ పైప్ ఫ్యాక్టరీ, రాంచీ, జెమ్‌షెడ్‌పూర్, దుర్గాపూర్‌లలోని వివిధ పరిశ్రమలను సందర్శించానని ఆ విలేకరి వ్రాశారు.

ఫౌండ్రీ పరిశ్రమలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అవాన్నను పరిస్థితికి కారణం ప్రభుత్వమేనని. కొందరు ప్రవేటు యజమానులు విమర్శిస్తున్నారు.

అస్తుబిస్తుగా వున్న వనరులతో క్రిందా మీదపడుతూ పబ్లిక్‌రంగం అవసరాలను హడావిడిగలేస్తేకాప్రయోజనంలేదని పుంగా. పబ్లిక్ రంగంలోనికి పరిశ్రమలు స్వంతంగా ఫౌండ్రీలనెలకొల్పుకోవటంవల్ల, తమ ఉత్పత్తులకు మార్కెట్టులేక. సంక్షోభపరిస్థితిని ఎదుర్కోవలసివస్తున్నదని ఈ ప్రైవేటు యజమానుల వాదన.

ఈ విమర్శను పబ్లిక్‌రంగం నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. తమ కనవరపులను కప్పుపుచ్చు, కోరిన నాణ్యతమేరకు ప్రవేటు రంగం అందించని కారణంగా స్వంతంగా ఫౌండ్రీలు పెట్టుకుంటున్నామని వారంటున్నారు. అక్కడక్కడా ప్రయోజనకరమైన ఫౌండ్రీలలో సమర్థవంతమైన నాణ్యతప్రమాణాలతో విస్తరణ కార్యక్రమాలు చేపడితే, ఆనరకు అమ్ముడయి పోతుందని అంటున్నారు.

ఫౌండ్రీలకు వినియోగించే ఇటుకలు తయారుచేసే ఫ్యాక్టరీలకు ఆర్డరులేక కొన్ని మూతబడినాయి.

రైల్వేలకు, ఖర్చు పెట్టరాదని వ్యయంలో కోత పెట్టిన పరిణామంగా రైల్వేలు కూడా ఈ యిటుకల్ని కొనటం మానివేశాయి.

హరిద్వార్ గల సీమెంట్టాల ఫ్యాక్టరీలో నిల్వలు పేరుకుపోయాయి కొన్ని రాష్ట్రాలు ఫ్యాక్టరీ రాకుండా అడ్డుపడినట్టు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను దించివేయవలసిందిగా కోరుతున్నాను."

తదుపరి శ్రీ కోటాబాబు పున్నయ్య దాగవతారుచే 'వంశలపెంట్లి' అను సుభద్రా పరిణయం హరికథ చెప్పబడింది.

శ్రీ శివప్రసాద్ వందన సమర్పణ చేశారు.

దాదాపు 2000 మంది ప్రజలు కరతాళధ్వనుల మధ్య 'కమ్యూనిస్టుపార్టీకి మన ఓటు' అంటూ రాత్రి 1 గంటకు ఇండ్లకు వెళ్ళారు

రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చలు

తిరుగుబాటుకాంగ్రెస్‌వాదుల రాజీనామాల సమసరించి

జైపూర్, డిసెంబరు 23

రాజస్థాన్ మంత్రివర్గం నుండి కొంత మంది తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు రాజీనామా చేసినందుకలన ఉత్పన్నమైన పరిస్థితులను గురించి రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేడు తన మంత్రివర్గ సభ్యులతోను, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షునితోనూచర్చలు జరిపారు.

ఇరువురి తిరుగుబాటు కాంగ్రెసు నాయకులతో రేపు ప్రధానిగా మంత్రి, ఆహార, వ్యవసాయ మంత్రులిరువురూ సంప్రదింపులు జరపటానికి నిర్ణయించారు.

తిరుగుబాటు కాంగ్రెసు నాయకులు, వారి అనుచరులు వారి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనుటకు రేపిక్కడ సమావేశం కానున్నారు.

ఈ నెల 25, 26 తేదీలలో ముఖ్యమంత్రి ఢిల్లీ వెళుతున్నారు.

ముఖ్యమంత్రి ఉదయపూర్‌జిల్లాలో పర్యటించి వస్తుండగా తిరుగుబాటు కాంగ్రెసువాదుల రాజీనామాలను గురించి పత్రికా విలేకరులుప్రశ్నించగా ప్రతిపక్షాలు ఐక్యమై కాంగ్రెసును దెబ్బతీయాలని ప్రయత్నిస్తుండగా వారు రాజీనామా చెయ్యటం చాలా దురదృష్టకరమన్నారు.

తిరువనంతపురంలో సంతాన నిరోధక పరికరాల ఫ్యాక్టరీ

వచ్చే మాసంలో నెలకొల్పుతామని డా॥ సుశీలానయ్యర్

విజయవాడ, డిసెంబరు 24

వచ్చే మాసంలో తిరువనంతపురంలో సంతాన నిరోధానికి పురుషులు ఉపయోగించే పరికరాలను ఉత్పత్తిచేసే పరిశ్రమను నెలకొల్పనున్నామని నేడిక్కడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖ మంత్రి డాక్టరు సుశీలానయ్యర్ ప్రసంగిస్తూఅన్నారు.

ఈ సభను విజయవాడ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి అధ్యక్షులు డాక్టరు పిన్నమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

డాక్టరు పిన్నమనేని స్వాగతోపన్యాసం చేస్తూ, విజయవాడలో జనరల్ ఆస్పత్రి నెలకొల్పకపోవడం పట్ల ప్రజలు చాలా అసంతృప్తి చెందారని, విజయవాడలో వైద్య కళాశాలను కూడా నెలకొల్పాల్సిన ఆవశ్యకతను గురించి తెలిపారు.

అనంతరం మంత్రి డాక్టరు సుశీలా నయ్యర్ ప్రసంగిస్తూ, చక్కని పందవర్ష ప్రణాళికలో 3 వందలనుంచి 4 వందల పడకల వరకు ఉండే ఆస్పత్రిని ప్రతి జిల్లాలోను నెలకొల్పనున్నామని తెలిపారు.

అవిధంగానే జిల్లాకొక వైద్య కళాశాలను నెలకొల్పడంసాధ్యంకాదని. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.

చక్కని ప్రణాళికలో హైదరాబాదులో ఒక వైద్య కళాశాలను పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ సంస్థగా రూపొందించ వున్నామని. ఆ సందర్భంగా రాష్ట్రంలో ఒక వైద్య కళాశాల స్థానాలను అవసరం వస్తుందని, దానిని యేక్కడస్థాపించేదీ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించాలని అని అన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. నాగభూషణ్, సీనియర్ వైస్ ప్రెసిడెంటు మంత్రి శ్రీ కె.యల్. రావు, గాంధీ మిషన్ సభ్యులు శ్రీ వ్యాలేలాల్‌లు ప్రసంగించారు. (పి. పి.)

రామకృష్ణపురం ఒక బాలికమృతి

రామచంద్రపురం, డిసెంబరు 24

కాకినాడ తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా పసలపూడి గ్రామంవద్ద ఈ నెల 21 వ తేదీనాడు రాజమండ్రి నుండి వస్తున్న కాకినాడ 10 సంవత్సరాల అమ్మాయిపై ఆస్పత్రిలో చేర్చిన తర్వాత మరణించింది.

చీరాలలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయారంభం; అభ్యర్థి విజయానికి విజ్ఞప్తి

చీరాల, డిసెంబరు 23

గుంటూరుజిల్లా నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం ప్రారంభమైనది. ఈ నెల 18 వ తేదీ ఉదయం 10 గంటలకు చీరాల బట్టలబజారులో పార్టీకెందాను, "కమ్యూనిస్టు పార్టీ జిందాబాద్", "ఎర్రజెండా జిందాబాద్" "కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కోట రాములు గారికే మీ ఓటు" అనే నినాదాల మధ్య తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు, ప్రముఖ న్యాయవాది శ్రీ వడ్లమూడిసీతారామారావు మోసరవేశారు. తదనంతరము సమావేశానికి నియోజకవర్గ పార్టీ సభ్యులు సానుభూతిపరులు, పార్టీ నాయకులు, వివిధ వృత్తులవారు వ్యాపారులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భములో జరిగిన సమావేశమునకు నియోజకవర్గ మాజీ ఎం.యల్.ఎ. శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. జిల్లా పార్టీ నాయకులు శ్రీ పి. శ్రీరాములు మాట్లాడుతూ నియోజకవర్గ పరిస్థితిని వివరిస్తూ నియోజకవర్గంలోని వివిధ పార్టీల బలాబలాలు వివరించారు. కాంగ్రెసుకు వ్యతిరేక శక్తులను కూడగట్టుట ప్రభుత్వాలు, మున్సిపాలిటీల గత రంగంలో గ్యారంటీలేకుండా అప్పులు యిచ్చి తనుకి డబ్బు లేదని పన్నులుకట్టకపోవటం మానివేశాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, ఢిల్లీలోని కేంద్ర ఉద్యోగుల గృహ నిర్మాణ కార్యక్రమాలకు ఒక్క సైకిళ్ళు కేటాయించలేదు.

జెమ్‌షెడ్‌పూర్‌లోని సీటి గొట్టాలఉత్పత్తి పరిశ్రమ ఒకటి మూతపడ్డ పనిని కట్టిపెట్టింది. దేశంలో తమ ఉత్పత్తులకి మార్కెట్టు లేకపోవటంతో ఏడేళ్లకు ఎగుమతి చేయటానికి యత్నిస్తున్నారు.

ఇంతవరకు 4వేల స్టీమ్ రైలు యింజన్లు ఉత్పత్తి చేసిన చిత్తరంజన్ కర్మాగారంలో కొత్తరకం ఉత్పత్తుల్ని ప్రారంభిస్తున్నారు, స్టీమ్ యింజన్లను డిమాండ్ పరిస్థితంతో, నెలకి ప్రస్తుతం 12 విద్యుత్ రైలు యింజన్లను, మూడు డీజిల్ యింజన్లను, 4 స్టీమ్ యింజన్‌లను ఉత్పత్తి చేస్తున్నారు. ముందు ముందు స్టీమ్ ఇంజన్‌ల ఉత్పత్తికి స్వస్తి చెబుతారు.

విద్యుత్ రైలు ఇంజన్‌కు అవసరమయిన 1580 హెచ్. పి. ట్రాక్టర్ మోటార్ ఉత్పత్తినికూడా అక్కడే చేస్తున్నారు.

గణకయంత్రానికి మనిషి మెదడుకి గల తేడా ఏమిటి?

గణక యంత్రం (కంప్యూటరు) లో పున్నట్టుగా, మన మెదడులో, విషయాలను జ్ఞాపకం పెట్టుకునేందుకు ఒక ప్రత్యేక విధానం అంటూ ఏదీ వుండదు. సమాచారాన్ని నేరరించి నిలవచేయడంలో మన మెదడు యావత్తూ పనిచేస్తుంది. ఎకడమిషియన్ బసాల్ బెనాక్సిరి నాయకత్వాన డాక్టరాలోని శరీర తత్వశాస్త్ర పరిశోధక సంస్థారూపు జరిపిన అనేక ప్రయోగాల ఫలితంగా పై విషయం తెలిసింది.

కొన్ని ఇతర విషయాలలాగనే జ్ఞాపకశక్తిని గురించి మన కిప్పుడు తెలిసిన సమాచారం చాలా తక్కువ. అందుచేతనే కొందరుశాస్త్రజ్ఞులు అవిషయంమీదతమదృష్టిని కేంద్రీకరిస్తున్నారు. అయితే మన మెదడులో విషయాలను దీర్ఘకాలం జ్ఞాపకం వుంచుకునే యంత్రాంగానికి, కొద్దికాలం మాత్రమే జ్ఞాపకం వుంచుకునే యంత్రాంగానికి తేడా వుందని మాత్రం దాదాపు అందరు శాస్త్రజ్ఞులూ అంగీకరిస్తున్నారు.

కొద్దికాలం మాత్రమే వుండే జ్ఞాపకశక్తి నాడీ జాలంగుండా ప్రసారితమయ్యే ఉద్వేగం ప్రాకారంమీద ఆధారపడి వుంటుంది. ఈ ఉద్వేగం కొన్ని నెకండులపాటో లేక కొన్ని నిమిషాలపాటో వుంటుంది. ఈ ఉద్వేగం వల్లనికిపోయేలోగా మరొక సంఘటనను సంబంధించిన ఉద్వేగం వచ్చినట్లయితే అది అంతరించి పోతుంది.

ఈ విషయమై జరిగిన ఒక ప్రయోగంలో ఒక గనిలో పరపనే కొన్ని తెలుగు కట్టబడ్డాయి. వాటిలో ఒక తెలుగుపుంక దాదాపిన జాంపాలోపు పర్యం పోయిలోపున్న పుక్కను, లేక పిల్లికి చూపబడింది. కొన్ని నిమిషాల తరువాత ఆ జంతువు బైటికి వదలిపెట్టబడింది. అది అన్నగా ఆ పూసాపోరు పక్కనున్న తెలపట్టకే వెళ్ళాయి, అంటే కంటితో చూచినమాత్రకలిగ ఉద్వేగం వాటి నాడీ మండలంలో కొంతకాలం నిలిచి వుండన్నమాట.

అయితే ఇది కొద్దికాలం మాత్రమేవుండే ఉద్వేగం. తక్కువలో ఇది 10-15 నిమిషాలేనే, పల్లులలో అయితాదు నిమిషాల నేవు మాత్రమే నిలచి వుంటుందని తెలుపుకోవటమైంది.

అయినప్పటికీ ఆ విషయాన్ని జ్ఞాపకం పెట్టుకునే శక్తి చాలా కాలంవరకూ వుండవచ్చు.

ప్రయోగశాలలో ఒక మూల తెలపెటుక మాంసాహారాన్ని పెట్టి దాన్ని పక్కనుంచి వాసన చూచించితే, మర్నాటుకూడా కుక్క తిన్నగా ఆ చోటికే వస్తుంటుంది. ఇది దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి.

మెదడులోని ముందరి భాగాలను శస్త్రచికిత్సద్వారా తొలగించితే కొద్ది కాలం మాత్రమే వుండే జ్ఞాపకశక్తి ఇంకా క్షీణిస్తుంది. అప్పుడు కుక్కటుతెలపెటుక వుంచుతుండగా చూసిన ఆహారాన్ని గురించి అయిదు సెకండు తరువాత జ్ఞాపకమే వుండదు, అయితే ఈ శస్త్ర చికిత్సవల్ల పక్కను దేనినైనా చూసిన వెంటనే ఆ విషయాన్ని అర్థంచేసుకోగలిగే సహజ గ్రహణశక్తి ఏమాత్రం తగ్గదు.

మెదడు ముందు భాగంలోవుండే భాగమే గాక, దాని వెలుకవుండే సహాయక భాగాలు కూడా జ్ఞాపక క్రియామార్గాలు తీసుకవస్తాయి. ఇవి మెదడు పై పొరలో విషయ గ్రహణానుకొసలు అంతమయ్యేచోట వుంటాయి. ఈ భాగాలన్నీ ఒకదానితో ఒకటి సంబంధం కలిగివుంటాయి. వాటిని ప్రాథమిక విషయ గ్రహణ భాగాలని పిలుస్తారు.

వాటి తరువాత పరిశోధన సహాయక మండలాలుంటాయి. ఈ సహాయక మండలాలలోని నాడీ కణాలు ప్రాథమిక మండలాలలోని నాడీ కణాలనుంచి ఉద్వేగాన్ని పొందుతాయి.

ప్రాథమిక మండలాలు, సహాయక మండలాలు, విషయాలను గ్రహించే ఇతర మండలాలూ అన్నీచూడా ఒకేసారి ఉద్రిక్తమై నాడీ వలయాలు ఏర్పడుతాయి. ఉద్రిక్తతను గల దాహ్యకారణం అంతర్జాతమైన వెంటనే ఈ నాడ

రేడియో

మంగళవారం డిసెంబరు 26
శ 1888 ★ పుష్య 6

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం.ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 బజారు రరళు: 7.00 తె. వా; 7.15 వయోలిన్; 7.45సంగీతశిక్షణ- జూనియర్లకు; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వి. రామకృష్ణశాస్త్రి; 9.00 ప్రసార సమాప్తి.
11.45 హై. రిలే: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.30 కార్మికులకు; 1.00 వనితా వాణి; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత గీతం; 6.00 ఆం. వా; 6.05 వాద్య బృందము; 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంటసీమలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 హై. రిలే; 7.45 చిత్ర తరంగిణి; 8.00 సంగీతోత్సవం; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతము; 9.30 సంగీతామృతం; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - సమాప్తి

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం - సుప్రభాతం;ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వి. రిలే; 7.45 సుగమ సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు - తెలుగు పాఠము 10 వ తరగతికి; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 వి. రిలే; 1.30 ఆం.వా; 1.40 చిత్రపథి; 1.50 తె. వా; 2.00 లలిత సంగీత్; 2.10 ఉ. వా; 2.20 క్విజ్ హుస్సేన్; 2.30 ఉన్నత పాఠశాలలకు - ఇంగ్లీషు పాఠం - 8 వ తరగతికి; 2.50 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ: (హైద్రాబాద్ - కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 రేడియో వార్తా వాహిని; 7.45 దేవాలయ వాద్య కళ - పన సంస్కృతి- ప్రసంగము; 7.50 విరామ సంగీతం; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 న్యూస్ రీల్; 8.40 వాద్య గోష్ఠి; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 పటేల్ మెమోరియల్ లెక్చర్స్; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 వాతావరణ సూచన. జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.40వరకు

శనివారములు మాత్రము

(సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు)

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయము: 6.00 హై. ఎ. వలె; 7.45 ప్రసార సమాప్తి.

82.50 మీ (4300 కిలోసై)

8.00 హై. ఎ వలె; 9.00 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలో సై)

11.45 హై. ఎ వలె; 12.05 సమాప్తి.

మధ్యాహ్నము: 12.30 హై. ఎ. వలె; 2.10 గానమధుర; 2.20 హై ఎ. వలె; 2.50 ప్రసార సమాప్తి.

62.50 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం; 9.30 హై. ఎ. వలె 10.40 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, సుంగళ్ గానం; 6.40 ఆం.వా; 6.45 సంగీతామృతం 7.00 తె. వా; 7.15 సంగీత సుధాకరి; 7.30 అఖిల భారత నాటక కార్యక్రమం- తమిళం; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ వెయిదిగళ్; 1.00 అంగ్లమున 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి6.40వరకు 80.98 మీ.సైగాన)

సాయంత్రం: 5.30 లలితం; 6.00 ఆం వా; 6.05 ప్రాంతీయ వెయిదిగళ్; 6.15 విరాల సంగీతం; 6.20 భారత ప్రకటనలు - కార్యక్రమపట్టిక; 6.45 పదోర్; 7.00 తె. వా; 7.15 మరుధాని మలుపి - నెహ్రూ జీవిత కథ - ప్రసంగం; 7.25 ప్రేంల ఎరియుము; 7.30 ఫిల్మ్ సంగీత; 8.00 ప్రత్యేక కార్యక్రమం - తమిళం; 8.30 న్యూస్ రీల్; 8.40 వాద్య సంగీతం; 1.00 ఆం. వా; 1.15 వార్తలు; 9.30 పటేల్ మెమోరియల్ లెక్చర్స్; 10.30 ఆం. వా; 10.35 వాతావరణసూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

ఉపాధ్యాయోద్యమం: మార్క్సిస్టుకమ్యూనిస్టు అనుయాయులచిచ్చు

ఏలూరుప్రాథమికోపాధ్యాయసంఘప్రకటన

ఏలూరు, డిసెంబరు 23

ఏలూరు పట్టణ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నికలను రద్దుచేస్తూ ఇటీవల జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి చేసిన ప్రకటన పూర్తిగా అశాస్త్రీయమని, పాక్షిక రాజకీయ దురుద్దేశ్యాలతో కూడుకొన్నదని తీవ్రంగా ఖండించుతూ ఏలూరు పట్టణ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ తరపున కార్యదర్శి శ్రీ కె ఎస్ ఎల్ ఎన్, శాస్త్రి మరి ఆర్గురు కమిటీ సభ్యులు శ్రీయుతులు కె రమణారావు, ఎ భాస్కరరావు, వి పాండురంగ నాథస్వామి, సి ఎస్ రావు, బి వి. సుబ్బయ్య, డి నారాయణ మూర్తిగార్లు నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రెస్సు జనశక్తి పత్రికకు ధారాదత్తం చేయడాన్ని, ఏలూరు పట్టణ సంఘం వ్యతిరేకించినది మొదలు ఈ సంఘంపై మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ చెప్పుచేతలలో ఉన్న అధికారములవారు కత్తికట్టి వ్యవహరించుతూ చివరకు ఇట్టి చర్యకు దిగారని వారి ప్రకటనలో తెలిపారు

ప్రకటన పూర్తి పాఠం ఇది:

"ఏలూరుపట్టణ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నికలు పాక్షికంగా నిబంధనావళికి విరుద్ధంగా జరిగినట్లున్నూ, ఆ ఎన్నికలను, రద్దుచేస్తూ తీర్మానం చేసినట్లున్నూ డిసెంబరు 23 వ తేదీ జనశక్తి దినపత్రికలో ప. గో. జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి ప్రకటించడం జరిగినది. ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ నిబంధనావళిలోని ఏ నిబంధన ప్రకారము రద్దుచేయబడినదో తెలుపలేదు యియుండలేదు. అసలు ఈ సంఘమును రద్దు చేయుటకు కారణములను తెల్పుతూ షోకాజ్ నోటీసు కూడా ఈ సంఘమునకు జిల్లా సంఘము యిచ్చియుండలేదు. పట్టణ సంఘ అధ్యక్ష కార్యదర్శుల స్టేటుమెంటులు కూడా రికార్డుచేయలేదు ఇది జిల్లాసంఘము యొక్క పాక్షికమైన తీర్పుఅని చెప్పుటకు ఎలాంటి ఆక్షేపణయును లేదు.

ఈ పట్టణ సంఘంపైన జిలా సంఘ అధ్యక్ష కార్యదర్శులు కక్ష వహించి దీనిని రద్దుచేయుటయే తమపరమావధిగా పెట్టుకొని యుండుట గత సంవత్సర కాలమునుండి ఈ సంఘం గమనిస్తూనే యున్నది ఈ కార్యక్రమమును వారు గత సంవత్సర కాలముగా ప్రకటిస్తూనే యున్నారు.

దీనికి అనేక నిదర్శనములు కలవు. 1965 మేలో చింతలపూడిలో జిల్లా సంఘం ఎన్నికలు జరిగిన తరువాత ఈ పట్టణ సంఘ అధ్యక్షులుగా అప్పటున్న శ్రీ యం. రాజగోపాలరావు రాజీనామా యిచ్చారు, అటు నిమ్మట ఏలూరు పట్టణములోకి రాష్ట్ర అధ్యక్షులు ఎన్నికై వచ్చినను పట్టణ సంఘ కార్యకర్తలతో సమన్వయపైగాని, మరియే విషయములందు గాని. సంప్రదించుట గాని కనీసం వారు ఏలూరువచ్చినవిషయం పట్టణ సంఘానికి తెలియజేయడం కూడా విరమించారు.

జిల్లా సంఘ కార్యవర్గ సమావేశములు ఏలూరుపట్టణంలో జరిగినప్పటికి ఆవిషయం పట్టణ సంఘమునకు తెలియజేయడం కూడా లేదు. జిలాలోని అన్నిసమితి సంఘములకు సర్క్యులర్ రశీదుపుస్తకములు 1966 మార్చినెలలోనే అందచేసియుండిగా, ఏలూరు పట్టణ సంఘానికి మాత్రము 1966 జూలై 17 వరకు అందచేసి యుండలేదు. ఇందుకై జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ పిల్లా సుబ్బారావుగార్కి వ్రాసిన ఉత్తరములకు జవాబులనూలేవు సర్వత్ర ప్రవేశమునకు గడువు 14 రోజులున్నదనగా పట్టణసంఘం యొక్క కౌన్సిల్ విస్తృత సమావేశములో సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానమివ్వకుండా కొన్ని ముఖ్య నవరణలు చేశారు.

1. లోయర్ ప్రైమరీ తరగతులలో మాతృభాష లేక ప్రాంతీయ భాష ఒక్కటే మాత్రమే ఉండవలెను.

2. 6, 7 తరగతులలో (అప్పర్ ప్రైమరీ) మాతృభాష లేక ప్రాంతీయ భాష, ఇంగ్లీషు, హిందీ మూడు భాషలు బోధించవలెను.

3. ప్రీ ప్రైమరీ 2 సంవత్సరాలు, ప్రైమరీపురియు అప్పర్ ప్రైమరీ కలిసి 7 సంవత్సరాలు విద్యాభ్యాస కాలంగా ఉండాలి. ప్రీ అప్పర్ ప్రైమరీ 4, 5 సంవత్సరాల్లోను ప్రైమరీ మరియు అప్పర్ ప్రైమరీ 6 నుండి 12 వ సంవత్సరాల వయస్సులోను వుండాలి.

4. 5 వ తరగతివర్తాతనవవతరగతివర్తాత 12వ తరగతి తర్వాత 3 సంవత్సరాలు వృత్తి విద్య కోర్సు వుండాలి.

5. ప్రతిహైస్కూలు హయ్యర్ సెకండరీ స్కూలుగా చేయనవసరం లేదు. 50% హైస్కూళ్ళను మాత్రమే హయర్ సెకండరీ స్కూళ్ళుగా మార్చు చేయవలెను.

6. 10 వ తరగతిలోపుగా పబ్లిక్ పరీక్షలు ఉండకూడదు.

7. సంవత్సరానికి 40 వారాలు పాఠశాలలు జరుగవలెను. (వారము అనగా పనిదినములు) ఇతర సెలవులను సంవత్సరానికి 30 దినాలకు మించరాదు.

8. అప్పర్ ప్రైమరీ పాఠశాలకు బి. యిడీలు 200 మంది విద్యార్థులుగల లోయర్ ప్రైమరీ స్కూలుకు సెలక్షన్ గ్రేడుగల సెకండరీ గ్రేడువారు హెడ్మాష్టరుగా వుండాలి

9. ప్రయివేటు పాఠశాలను ప్రభుత్వం చేయాలి.

10. నూతన సంస్థలకింద గల అన్ని పాఠశాలను విద్యాశాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ ప్రతినిధులతో సమానప్రాతినిధ్యంగల జిల్లా స్కూలు బోర్డులు అధ్వర్యం క్రింద తీసుకరావాలి.

11. ఉపాధ్యాయుల బదిలీలకు కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ పాలసీని రూపొందించాలి.

12 కేంద్ర ప్రభుత్వం రిటైరుమెంటు సౌకర్యాలను అన్ని మేనేజిమెంట్లులోని టీచర్లకు కల్గించాలి. అంతవరకు త్రివిధ సౌకర్యాలను కలిగించాలి.

13. ఉద్యోగ విరమణ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్ణయించవలెను.

14. ప్రైవేటు ట్యూషన్లనునిషేధించాలి, కంట్రోల్ చేయాలి. పాఠశాల సిద్ధతలో విద్యార్థులకు రోజుకు యివ్వాలి.

15. ఎన్నికలలో పాల్గొనుటకు టీచర్లకు స్వేచ్ఛ నివ్వాలి. ఆకాలంలో సెలవు పెట్టాలి.

16. టీచర్స్ జాయింట్ కౌన్సిల్‌ను పేర్పరచాలి. ఇందులో ఉపాధ్యాయుల ప్రతినిధులు నామనినిష్టత్తిగా ఉండాలి. మె మొరిటీ సభ్యులు చేసిన తీర్మానాలను ప్రభుత్వం అమలు జరపాలి.

17. మెజారిటీ సభ్యులు గల ఉపాధ్యాయ సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఈ సంఘాలతో ప్రభుత్వం చేతనాలు, సత్వేయ కండీషన్సుపై సంప్రదిస్తూ వుండాలి.

18. టీచర్లసేవ్యక్రమం బాగా వుండాలి.

I లోయర్ గ్రేడు టీచర్లకు నెలకు 200/- లుగా వుండాలి.

II హయ్యర్ గ్రేడు టీచర్లకు 200/- నుండి రు. 250/-గా వుండాలి.

III సెకండరీ గ్రేడు టీచర్లకు 250/- నుండి రు 350/- గా వుండాలి 25% సెలక్షన్ గ్రేడు వుండాలి. వారికి రు. 350/- నుండి 450/- గా ఉండాలి.

IV బి యిడి. టీచర్లకు రు. 350/- నుండి రు. 500/- బదా వుండాలి. 25% సెలక్షన్ గ్రేడు వుండాలి. వారికి రు. 500/- నుండి 600/- వుండాలి.

V యిం. ఎ. బి యిడి టీచర్లకు రు. 500/- నుండి రు. 750/- లుగా ఉండాలి.

VI మినిమంనుండి మాక్సిమం చేయుటకు 10 సంవత్సరాలుగా ఉండాలి.

VII ఈ స్కేళ్ళు డి. ఎ. మర్జర్ స్కేళ్ళు.

VIII ప్రతి 5 సంవత్సరాలకు ఒక ఎన్నాయం స్కేళ్ళను పునర్నియించాలి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక వెయి టేజి కట్టించాలి.

IX కేంద్ర ప్రభుత్వోద్యోగుల కిస్తున్నది, ఎనే టీచర్లకు యివ్వాలి.

కొఠారి కమిషన్ సిఫార్సులను ఉపేక్షించి వర్గల అనంతరం సభ్యులు పైమార్పులతో ఏకగ్రీవ నిర్ణయాలు చేశారు.

ఎక్కువ అధికారాలతో స్థానికమిటీలను స్థాపించాలన్ని ఇందులో టీచర్లు ప్రజాప్రతినిధులు సభ్యులుగా వుండాలి, అను సిఫార్సునూ ఉపాధ్యాయుల సంక్షేమనిధికి టీచర్లు తమ జీతంలో 1½% విరాళం యివ్వాలి. ప్రభుత్వంహామీ యింతకు సరిపడు మొత్తమును ఈ నిధికి జమ కట్టాలనే సిఫార్సును సభ్యులు దీర్ఘ వర్గల అనంతరం త్రోసి వేశారు.

తర్వాత డిసెంబరు 29 నాటి ప్రదర్శనలను గురించి క్రింది తీర్మానం చేశారు.

"డిసెంబరు 21 వ తేదీ ప్రదర్శనలు బహిరంగ సభలు గ్రామ గ్రామాన జరిపి జయప్రదం చేయండి. అన్ని అటంకాలను ధైర్యంగా ఎదుర్కోండి. అను తీర్మానమును 5-1-67 వ తేదీన పని నిలుపుదల దేశవ్యాపితంగా అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొంటున్న సమాధ్యక్షం, వేతనాలు, కడుపు భత్యం పెంపుదల సాధనకు సాగుచున్న ఆహింసాయుత రాజ్యాంగబద్ధ పోరాటం గాన ప్రతి టీచరు నిర్భయంగా సెలవు కాగితంపై సంతకాలు పెట్టండి."

లోయర్ ప్రైమరీ తరగతుల్లో మాతృభాషో, ప్రాంతీయభాషో ఏదో ఒకటిమాత్రమే వుండాలి

కొఠారికమిషన్ నివేదికపై కడపజిల్లా ఉపాధ్యాయసంఘసూచన

కడప డిసెంబరు. 23

కొఠారి కమిషన్ నివేదికను దీర్ఘంగా చర్చించిన అనంతరం, లోయర్ ప్రైమరీ తరగతుల్లో మాతృభాషగానీ, ప్రాంతీయ భాషగానీ ఏదో ఒకభాష మాత్రమే విద్యార్థికి గరపబడాలని కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘకార్యవర్గం తీర్మానించింది.

కడప జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ, ప్రత్యేకాహ్వానితుల సమావేశం డిసెంబరు 18 వ తేదీన జిల్లా సంఘ కార్యాలయంలో సంఘాధ్యక్షులు శ్రీ వి. విజయ రామరాజు (యం. యల్. సి.) అధ్యక్షతన జరిగింది 15 మంది కార్యవర్గ సభ్యులు 15 మంది ప్రత్యేకాహ్వానితులు హాజరైనారు.

ప్రవాన కార్యవర్గి శ్రీ కె నాగమునె ప్రవేశపెట్టిన కార్యవర్గి నివేదిక ముఖ్యాంశాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి. హాజరైన సభ్యులు తమ తమ ప్రాంతాలలో జరిగిన కృషిని గురించి, సమస్యలను గురించి నివేదించిన తరవాత అధ్యక్షులు కొఠారి కమిషన్ నివేదికలోని సిఫార్సులను గురించి వివరించారు. తర్వాత సభ్యులకు అందజేసిన సిఫార్సులలోని 20 ముఖ్య అంశములపై సుదీర్ఘమైన చర్చజరిపి, కొన్ని ముఖ్య సవరణలు చేశారు.

1. లోయర్ ప్రైమరీ తరగతులలో మాతృభాష లేక ప్రాంతీయ భాష ఒక్కటే మాత్రమే ఉండవలెను.

2. అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు బి. యిడీలు 200 మంది విద్యార్థులుగల లోయర్ ప్రైమరీ స్కూలుకు సెలక్షన్ గ్రేడుగల సెకండరీ గ్రేడువారు హెడ్మాష్టరుగా ఉండాలి

3. ప్రయివేటు పాఠశాలను ప్రభుత్వం చేయాలి.

4. నూతన సంస్థలకింద గల అన్ని పాఠశాలను విద్యాశాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ ప్రతినిధులతో సమాన ప్రాతినిధ్యంగల జిల్లా స్కూలు బోర్డుల అధ్వర్యం క్రింద తీసుకరావాలి.

5. ఉపాధ్యాయుల బదిలీలకు కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ పాలసీని రూపొందించాలి.

6. కేంద్ర ప్రభుత్వం రిటైరుమెంటు సౌకర్యాలను అన్ని మేనేజిమెంట్లులోని టీచర్లకు కల్గించాలి. అంతవరకు త్రివిధ సౌకర్యాలను కలిగించాలి.

7. ఉద్యోగ విరమణ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్ణయించవలెను.

8. ప్రైవేటు ట్యూషన్లనునిషేధించాలి, కంట్రోల్ చేయాలి. పాఠశాల సిద్ధతలో విద్యార్థులకు రోజుకు యివ్వాలి.

9. ఎన్నికలలో పాల్గొనుటకు టీచర్లకు స్వేచ్ఛ నివ్వాలి. ఆకాలంలో సెలవు పెట్టాలి.

10. టీచర్స్ జాయింట్ కౌన్సిల్‌ను పేర్పరచాలి. ఇందులో ఉపాధ్యాయుల ప్రతినిధులు నామనినిష్టత్తిగా ఉండాలి. మె జారిటీ సభ్యులు చేసిన తీర్మానాలను ప్రభుత్వం అమలు జరపాలి.

11. మెజారిటీ సభ్యులు గల ఉపాధ్యాయ సంఘాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఈ సంఘాలతో ప్రభుత్వం చేతనాలు, సత్వేయ కండీషన్సుపై సంప్రదిస్తూ వుండాలి.

12. టీచర్లసేవ్యక్రమం బాగా వుండాలి.

I లోయర్ గ్రేడు టీచర్లకు నెలకు 200/- లుగా వుండాలి.

II హయ్యర్ గ్రేడు టీచర్లకు 200/- నుండి రు. 250/-గా వుండాలి.

III సెకండరీ గ్రేడు టీచర్లకు 250/- నుండి రు 350/- గా వుండాలి 25% సెలక్షన్ గ్రేడు వుండాలి. వారికి రు. 350/- నుండి 450/- గా ఉండాలి.

IV బి యిడి. టీచర్లకు రు. 350/- నుండి రు. 500/- బదా వుండాలి. 25% సెలక్షన్ గ్రేడు వుండాలి. వారికి రు. 500/- నుండి 600/- వుండాలి.

V యిం. ఎ. బి యిడి టీచర్లకు రు. 500/- నుండి రు. 750/- లుగా ఉండాలి.

VI మినిమంనుండి మాక్సిమం చేయుటకు 10 సంవత్సరాలుగా ఉండాలి.

VII ఈ స్కేళ్ళు డి. ఎ. మర్జర్ స్కేళ్ళు.

VIII ప్రతి 5 సంవత్సరాలకు ఒక ఎన్నాయం స్కేళ్ళను పునర్నియించాలి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక వెయి టేజి కట్టించాలి.

IX కేంద్ర ప్రభుత్వోద్యోగుల కిస్తున్నది, ఎనే టీచర్లకు యివ్వాలి.

కొఠారి కమిషన్ సిఫార్సులను ఉపేక్షించి వర్గల అనంతరం సభ్యులు పైమార్పులతో ఏకగ్రీవ నిర్ణయాలు చేశారు.

ఎక్కువ అధికారాలతో స్థానికమిటీలను స్థాపించాలన్ని ఇందులో టీచర్లు ప్రజాప్రతినిధులు సభ్యులుగా వుండాలి, అను సిఫార్సునూ ఉపాధ్యాయుల సంక్షేమనిధికి టీచర్లు తమ జీతంలో 1½% విరాళం యివ్వాలి. ప్రభుత్వంహామీ యింతకు సరిపడు మొత్తమును ఈ నిధికి జమ కట్టాలనే సిఫార్సును సభ్యులు దీర్ఘ వర్గల అనంతరం త్రోసి వేశారు.

తర్వాత డిసెంబరు 29 నాటి ప్రదర్శనలను గురించి క్రింది తీర్మానం చేశారు.

"డిసెంబరు 21 వ తేదీ ప్రదర్శనలు బహిరంగ సభలు గ్రామ గ్రామాన జరిపి జయప్రదం చేయండి. అన్ని అటంకాలను ధైర్యంగా ఎదుర్కోండి. అను తీర్మానమును 5-1-67 వ తేదీన పని నిలుపుదల దేశవ్యాపితంగా అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొంటున్న సమాధ్యక్షం, వేతనాలు, కడుపు భత్యం పెంపుదల సాధనకు సాగుచున్న అహింసాయుత రాజ్యాంగబద్ధ పోరాటం గాన ప్రతి టీచరు నిర్భయంగా సెలవు కాగితంపై సంతకాలు పెట్టండి."

ద. వియత్నాంలోని తువాతియన్ లో సంతుల సమరం

విముక్తి సేనలకు అమెరికా మెరైన్ సైనికులకు మధ్య

సైగాన్, డిసెంబరు 23

దక్షిణ వియత్నాంలో ఉత్తరపు వైపు తువాతియన్ రాష్ట్రంలో క్రిస్మస్ కాల్పుల విరమణ 24 గంటలలో అమలుజరపనుండగా దక్షిణ వియత్నాం విముక్తి సేనలకు, అమెరికా మెరైన్ సైనికులకు మధ్య తీవ్రమైన పోరాటం జరిగింది.

మెరైన్ సైనికులు సుమారు 5½ గంటల సేపు తీవ్రంగా పోటుపల్పారనీ, ఫిరంగి కాల్పుల మరణం (వారం తెల్లవారు జామున 3 గంటలకు పోరాటం సంభవించిందనీ, కాని తెల్లవారుజామునుగూడా కాల్పులు కొనసాగుచూనే వున్నాయనీ అమెరికా సైనిక ప్రతినిధి తెలియ జేశారు.

విముక్తి దళాలకు చెందిన వీరంగా దళ స్థావరాలపైన జెట్ విమానాలు దాడులు జరిపామనికూడా ఆ ప్రతినిధి చెప్పాడు.

అదే ప్రదేశంలో నిన్న మరొక 50 నిమిషాలపేపు సంతుల సమరం జరిగినట్లు తెలియజేశారు.

ఎనమండుగురు విముక్తి సంఘటన సైనికులు మరణించినట్లు, మెరైన్ సైనికులకు స్వల్పనష్టాలు సంభవించినట్లు తెలియజేశారు

నిజవరోం బలిదిక్షి పీటలో పురపాలక సంఘంవారిచే ఏర్పాటైన ఆయుధ్వేత ఆయత్రి యల్ యస్. ఎన్నామినర్ శ్రీ రత్నయ్య డిసెంబరు 22 న ప్రారంభోత్సవం చేశారు.

తంతి - తపాలా శాఖలో సంయుక్త సంప్రదింపుల కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 22

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంయుక్త సంప్రదింపుల యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనే సూచనను సరించి ప్రథమంగా తంతి-తపాలా శాఖలో సంయుక్త సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేశారు.

ఈ యంత్రాంగాన్ని జాతీయ ప్రాతినిధ్యపై ఏర్పాటు చేస్తున్నారు.

ఈ బోర్డు చైర్మన్ శ్రీ యల్. సి. జైన్ ఈ యంత్రాంగానికి ప్రారంభోత్సవం చేశారు. ఇదే రకమైన కమిటీలను ఇతర శాఖలలోకూడా ఏర్పాటు చేస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ ఉద్యోగుల సమాఖ్య యొక్క పూర్తి సహకారం ఈ కమిటీకి వుంటుంది.

అఖిలభారత, సర్కిల్ డివిజనల్ స్థాయిలలో సంప్రదింపుల ద్వారా పోస్టల్, టెలిగ్రాఫ్ సంస్థలలోని వివాదాలను పరిష్కరించటానికి ఈ కమిటీ తోడ్పడుతుంది. ఈ కమిటీద్వారా ఉద్యోగుల యొక్క న్యాయసమ్మతమైన కోర్కెలను పరిష్కరించుకొనవచ్చునని శ్రీ జైన్ అన్నారు. వార్తా సంబంధాలనూ శక్తివంతంగా నిర్వహించాలన్నారు.

మంచిలో ఒక సబ్‌కమిటీని వేయబడినదనినది.

నిబంధనావళిలో లేని విధంగా ఈ సంఘమును జిల్లాసంఘముయొక్క మిజార్టీబలంతో రద్దుచేయుట అక్రమమనీ, అన్యాయమనీ ఆలోచితమైనదని, ఈ సంఘ పురోభివృద్ధికి ఈ చర్య ఎలాంటి అవరోధము కల్గింపకూడదనియు తెలియపరచుచున్నాము, ఈ చర్యను ఈ పట్టణసంఘం తిరస్కరిస్తూ ప్రకటించవలసి వచ్చినందులకు మా విచారమును తెలియపరచుచున్నాము."

హోటల్ యజమానులకు విద్యార్థులకు ఘర్షణ

ఏలూరు, డిసెంబరు 22

ఏలూరులోని ఒకహోటల్‌లో ఒక విద్యార్థి బిల్లు చెల్లించకుండా వెళ్ళిపోతున్నాడనే సాకుతో అతన్నిపట్టుకొని, హింసించి, దాన్ని విడిపించిన హోటల్ యజమాని వర్యకు ప్రతివర్యగా నిన్న దాదాపు 3 వందలమంది విద్యార్థులు ఆ కాఫీ హోటల్‌పై దాడిచేసినట్లు చెప్పబడుతున్నది

విద్యార్థులు ఈ హోటల్‌ను నానా చిందర వందర చేశారని, కుర్చీలను, బల్లలను, సామానులనంత విరుగగొట్టారని చెప్పబడుతున్నది.

ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

యానాంలోని తోళ్లపరిశ్రమ

లఘు పరిశ్రమల కార్పొరేషన్ స్థాపనీయం

హైదరాబాద్, డిసెంబరు 22

పుదుచ్చేరికి చెందిన యానాంలో ఉన్న తోళ్ళ పరిశ్రమ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యానికి తీసుకోవాలని ప్రతిపాదనను నేను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ఆమోదించింది.

ఈపరిశ్రమకై వినియోగిస్తున్న పెట్టుబడి ప్రభుత్వం వినియోగించదలచిన 3 లక్షల 21 వేలపై పుదుచ్చేరి ప్రభుత్వం 33⅓ శాతంవడ్డీని ఇచ్చుటకు హామీ యిచ్చిందని మంత్రి మండి సమావేశం తెలియపరచిందని ఒక అధికార ప్రతినిధి పత్రికలవారి తెలియజేశారు. ఈపరిశ్రమలో 200 మంది పనిచేస్తారు.

శ్రీ॥ లాల్ బహదూర్ శాస్త్రి యొక్క వర్ధంతిని 1967 జనవరి 10, 11, 12 తేదీలలో నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

సచివాలయోద్యోగుల అరెస్టులకు శ్రీ ఎ. కె. గోపాలన్ నిరసన

కాలికట్, డిసెంబరు 23

తిరువనంతపురంలో నిన్న 1000 మందికి పైగా సచివాలయ ఉద్యోగులను అరెస్టు చెయ్యడంపట్ల మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ తన తీవ్రనిరసనను తెలియజేశారు.

శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల అత్యాచారాలకులను తాను ఆశ్చర్యపడుతున్నానని పెలిగ్రాం ద్వారా కేరళ గవర్నర్‌కు తెలియజేశారు. పరిస్థితి విషమించకుండా ఈ చర్యలలో జోక్యం కలిగించుకోవలసిన ఆయన గవర్నర్‌ను కోరాడు.

తెలిచ్చేరీలోజరుగుతున్నమార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ రాష్ట్రకమిటీ కూడా ఈ అరెస్టులకు తన తీవ్ర నిరసనను తెలియజేసింది.

కాలికట్‌లోని సర్క్యులేటింగ్ ఆఫీసియేషన్, యూనియన్ సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ కె. భాస్కరన్‌నాయర్ ప్రభుత్వోద్యోగులు మూకుమ్మడి అరెస్టులకు తన నిరసనను తెలియజేశారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుటకై ప్రభుత్వోద్యోగులపై నున్న ప్రజా స్వామ్య వ్యతిరేక ఆంక్షలను ఉపసంహరించుకోవాలని అన్నారు.

ఆంధ్ర, హైద్రాబాద్ ఫిలిం వాణిజ్యసంస్థల విలీనీకరణ

ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 23

ఆంధ్ర ప్రదేశ్‌లోని రెండు ఫిలిం వాణిజ్య మండలుల విలీనీకరణకు కేంద్రమంత్రి నందిగా మరోసారి ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలికి,పత్రికాముఖంగా హైద్రాబాద్‌ఫిలిం వాణిజ్య మండలికి విజ్ఞప్తి చేసింది.

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. రాజు తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని రెండు ఫిలిం వాణిజ్యమండలుల విలీనీకరణ సమస్యపై పత్రికా ముఖంగా వివాదంలోనికి దిగరాదని నేనెంత గాడంగా కోరుతున్నప్పటికి హైద్రాబాద్ ఫిలిం వాణిజ్యమండలికి చెందిన శ్రీ టి. సి. సింగ్ చేసిన పత్రికా ప్రకటనకు సమాధానం చెప్పక తప్పదు.

విలీనీకరణకు సుముఖంగా తమ సంస్థ చేసిన తీర్మాన అయిదింట మూడు వంతుల మెజారిటీతో ఆమోదించబడినందు వల్ల అది తమ నిబంధనావళి ప్రకారం చెల్లదని శ్రీ సింగ్ అంటున్నారు.

హైద్రాబాద్ ఫిలిం

కేరళ మార్క్సిస్టుపార్టీ

కొందరు పార్టీ ముఖ్యులపై క్రమశిక్షణా చర్యలు

కాలికట్, డిసెంబరు 24

'పార్టీ నిర్మాణసూత్రాలకు విరుద్ధమైన చర్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ కేరళలోని ప్రముఖ మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె. అనిరుద్ధన్‌తోసహా 17 మంది పార్టీ ప్రముఖ నాయకులపై కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ క్రమశిక్షణా చర్యలను గైకొన్నది.

శ్రీ అనిరుద్ధన్‌ను పార్టీ నుండి ఒక సంవత్సరంపాటు సస్పెండ్ చేశారు. పార్టీలోని అన్ని అధికార పదవులనుండి ఆయనను తొలగించివేశారు.

శ్రీ వి. యస్. అచ్యుతానందం, శ్రీ ఒ. కె. జోసెఫ్‌లను రాష్ట్రపార్టీ కార్యవర్గి వర్గం నుండి తొలగించి వేశారు.

ఇంకా పెక్కుమంది ప్రముఖనాయకులను 'పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు' దిగారని చెప్పి అభిశంసించటమో, శిక్షణా చర్యలు గైకొనటమో చేశారు.

గత నాలుగు రోజులుగా తెల్లివెళ్లి సమావేశమౌతున్న కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ ఈ శిక్షణా చర్యలు నిర్ణయించి చేసింది. పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం నేటితో ముగిసింది. ఈ సందర్భంగా విడుదలచేసిన పత్రికా ప్రకటనలో 1965 లో పార్టీలో జరిగిన పుటలపై విచారణ జరపవలసిందిగా, రాష్ట్రకమిటీ గత జూలై మాసంలో నియమించిన కంట్రోలు కమిషన్ చేసిన సిఫార్సులు ననుసరించి పార్టీలోని ఈప్రముఖులు వ్యతిరేకంగా క్రమశిక్షణా చర్యలు గైకొనటంజరిగినట్లు పేర్కొన్నారు.

"1965 లో ఛారత్ - పాక్ సంఘర్షణల కాలంలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో తిరువనంతపురం సెంట్రల్ జైలులోవున్న పార్టీలోని కొందరు, పార్టీవ్యతిరేకులకు లాభదాయకమయ్యే రీతిలో వ్యవహరించారు" అని ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

"పార్టీలోని ఈ వాదోపవాదం ఈ రకమైన ప్రవర్తనకు రాజకీయ విభేదాలు మాత్రమే కారణం కాదు. విరుద్ధ అభిప్రాయాలు గల్గి వున్నవారు సైతం పార్టీ నిర్మాణానికి సంబంధించి ఒకేరకమైన తప్పుదారి చేశారు" అని ఆ పత్రికా ప్రకటనలో వుంది.

జైళ్ళ బయటనున్న కొంతమంది పార్టీ సభ్యులు బహిరంగా పార్టీ వ్యతిరేకులకు సహాయపడ్డారు అనికూడా నేడిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ పత్రికా ప్రకటనలో ఇంకా ఇలా వుంది.

"ఆనాటి పార్టీ కార్యదర్శివర్గం, జైళ్ళలోని కొంతమంది డిటెన్యూలకు కొన్ని లేఖలు రహస్యంద్వారా తప్పుడుగా వ్యవహరించింది. ఆనాటి రాష్ట్రకమిటీ సెక్రటేరియట్ పైఖరిని అభిశంసిస్తూ తీర్మానించింది. అప్పటిరాష్ట్ర కమిటీ తీసుకొన్న చర్యను ఇప్పటి రాష్ట్ర కమిటీ ఆమోదించింది.

జరిగిన ఘటనలను అన్నింటినీపరిశీలించిన మీదట తిరువనంతపురం జైలులో జరిగిన అవాంఛనీయ ఘటనలకు పార్టీ సెక్రటేరియట్‌లోని ఇద్దరు సభ్యులు ప్రధాన బాధ్యులనే అభిప్రాయాన్ని రాష్ట్ర కమిటీ వ్యక్తం చేసింది. ఈ కారణంగా శ్రీయుతులు ఎ. యస్. అచ్యుతానందం, ఒ. జె. జోసెఫ్‌లను కార్యవర్గివర్గంనుండి తొలగించి వేయాలని రాష్ట్రకమిటీ నిర్ణయించిందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

అభ్యంతరకర కార్యకలాపాలకు దిగారని చెప్పి, ఈ క్రిందివారిని పార్టీ రాష్ట్రకమిటీ అభిశంసించింది.

శ్రీయుతులు పి.టి. పేలాయుధన్ నాయర్, అర్జునుడి నదాశివన్, పకీర్‌ఖాన్, అనిరుద్ధన్, మైఫిన్‌కుంజు డా॥ పి. కె. సుబ్రమణియన్, సి. సి. కుమారన్‌శేఖర్ డా॥ మోదరన్ ఉన్నితన్, యస్. దామోదరన్, పి. ఎ. పీటర్, పి. కె. మన్నన్, వీరంతా (శ్రీయుతులు అనిరుద్ధన్, డా॥ పి. కె. సుబ్రమణియన్, పి. కె. మన్నన్‌లు మాజీ శాసన సభ్యులు.

శ్రీ వి. యస్. అచ్యుతానందం అలప్పి జిల్లా పార్టీ కార్యదర్శి, శ్రీ మైఫిన్. కుంజు క్విలాన్ జిల్లా పార్టీ కార్యదర్శి.

శ్రీ అనిరుద్ధన్‌పార్టీ సభ్యులకు లేఖలను వ్రాసి, వార్తా పత్రికలలో వ్యాసాలువ్రాసి తన అభిప్రాయాలను బహిరంగంగా వెల్లడించినందుకు ఆయనను పార్టీనుండి ఒక సంవత్సరంపాటు సస్పెండ్ చేస్తున్నట్లు, పార్టీ అధికార పదవులన్నింటి నుండి తొలగిస్తున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ అంతరంగిక వ్యవహారాలను బహిరంగంగానూ, విచక్షణా రహితంగానూ; సర్పించి సంయుక్త కైజు మెంబరులున్న ప్రముఖ మార్క్సిస్టు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. బి. సి. వారియర్‌ను కూడా రాష్ట్ర పార్టీ కమిటీ అభిశంసించినట్లు ఈ పత్రికా ప్రకటనద్వారా తెలియజేశారు.

శ్రీయుతులు వారియర్, పి. అచ్యుత వారియర్, యం. ఉస్మాన్‌లను తప్పులు చేసినందుకు, తప్పులకు శిక్షలను గురించి సంబంధ సంబంధం పార్టీ రాష్ట్రకమిటీ అభిశంసిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెల్పారు.

రాష్ట్ర కమిటీ మరెట్టి వర్గాలను వీరిపై తీసికోవలసిన అవసరం లేదని భావిస్తున్నట్లు ఆ పత్రికా ప్రకటనలో తెల్పారు.

ధారవలెంపై పైన దాఖలైనవి తర్వాత కొట్టివేసారనే తిరువనంతపురం అసెంబ్లీ సీటుకు జరిగిన ఉపఎన్నికలో శ్రీ అనిరుద్ధన్ పోటీచేసి గెల్చారు. అంతేకాదుగా 1965 లో జరిగిన ఎన్నికల్లో మాజీ సభ్యుడు మంత్రి శ్రీ ఆర్. శంకర్‌ను ఓడించి శాసనసభకు ఎన్నికయ్యారు.

శ్రీ వి. యస్. అచ్యుతానందం మార్క్సిస్టు పార్టీ అగ్రనాయకులలో ఒకరుగా పరిగణింపబడుతున్నారు. పార్టీ రాష్ట్రకమిటీ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రస్తావించ బడిన తిరువనంతపురం జైలులో జరిగిన ఘటనలకు సంబంధించిన వివరాలను ప్రకటనలోపొందుపరచ వలసివుంది. అని పి. టి. ఐ. విలేకరి తెల్పుతున్నారు.

శ్రీ బార్వే గుండెదడ

ఈశాన్య బొంబాయి కాంగ్రెస్ అభ్యర్థి

బొంబాయి, డిసెంబరు 24

కాంగ్రెస్ టికెట్‌పై ఈశాన్యబొంబాయి పార్లమెంటు నియోజక వర్గాన్నుండి పోటీ చేయనున్న శ్రీ యస్. జి. బార్వే నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈశాన్య బొంబాయి నియోజకవర్గానికి కాంగ్రెస్ టికెట్‌ను శ్రీ మీనన్‌కు నిరాకరించిన వ్యవహారంలో తాను వ్యక్తిగతంగా చిక్కుకొని లేనని చెప్పుకున్నారు.

కేంద్ర మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ పట్టు బట్టి, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు ఆ నియోజకవర్గానికి కాంగ్రెస్ టికెట్ ఇవ్వకుండా చేసి, తన అనుయాయుడైన శ్రీ యస్. జి. బార్వేకు కాంగ్రెస్ టికెట్‌ను ఇప్పించటం పాఠకులు ఎరిగినదే.

శ్రీ బార్వే పత్రికా విలేకరులతో ఇంకా ఇలా అన్నారు :

"ప్రత్యేకంగా ఆదే నియోజకవర్గాన్నుండి కాంగ్రెస్ టికెట్ కావాలని నేను దరఖాస్తు పెట్టలేదు. బొంబాయిలో పార్లమెంటు సీటు కావాలని మాత్రమే నేను దరఖాస్తుపెట్టాను.

నేను పోటీ చేసేందుకు ప్రప్రథమ ప్రాధాన్యతను వాయువ్య బొంబాయి నియోజకవర్గానికే ఇచ్చినుగాని, ఈశాన్య బొంబాయి నియోజకవర్గానికి కాదు."

ఈశాన్య బొంబాయి నియోజకవర్గానికి టికెట్‌ను శ్రీ మీనన్‌కు ఇవ్వకపోవటమనే వ్యవహారమంతా పూర్తిగా కాంగ్రెస్ సంస్థకు శ్రీ మీనన్‌కు మధ్యగల వ్యవహారం అని ఆయన అన్నారు.

శ్రీ మీనన్ ఈశాన్య బొంబాయి నియోజకవర్గాన్నుండి పోటీచేసే ఆలోచనలు గురించి పత్రికా విలేకరులదిగిన ప్రశ్నకు సమాధానంగా అలాంటి పరిస్థితి ఏర్పడితే తాను నొచ్చుకుంటానని ఆయన అన్నారు.

కాంగ్రెస్ టికెట్‌కోసం దరఖాస్తుపెట్టే ప్రతిఅభ్యర్థీ, తనకు టికెట్ నిరాకరించినా, కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా తాను పోటీ చేయబోనని శపథం చేస్తారని అన్నారు.

శ్రీ మీనన్‌లాంటి గొప్పవ్యక్తి అలాంటి శపథానికి భంగం కల్గిస్తే ప్రజా జీవితంపై దుష్ప్రభావం పడుతుందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా వుండాలంటే, రాజకీయపార్టీలు ఉండాలని, అని సక్రమంగా తమ విధులను నిర్వహించాలంటే కొన్ని నైతిక నిబంధనలను కట్టుబడి వుండాలని ఆయన అన్నారు. ఏ వ్యక్తియైనాసరే తనకుఎన్నికల్లో టికెట్ ఇవ్వనంతమాత్రాన తానుచెందిన పార్టీకి వ్యతిరేకంగా పని చేయటం సవరదనీయంకాదని, సమంజసం కాదని ఆయన అన్నారు.

"ఈసమస్యను తటస్థకోణంనుండినేను చూస్తున్నాను. నేను చెప్పేది ఒక్క కాంగ్రెస్ పార్టికి మాత్రమే సంబంధించిందికాదు. ఇది అన్ని పార్టీలకు వర్తిస్తుంది" అని ఆయన అన్నారు.

బొంబాయిలోని లోక్‌సభ స్థానం నోసపే మీ రెండుకు దరఖాస్తు పెట్టారని పత్రికా విలేకరులు ప్రశ్నించగా భారతీయ సమస్యలు బొంబాయి చిన్నాభిన్నంగా వున్నదని, అందువల్ల పార్లమెంటులో బొంబాయికి ప్రాతినిధ్యం వహించాలని తాను అభిలషించానని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లానుండి యితరచోట్లకు పెద్ద మొత్తాల్లో బియ్యం తరలింపు

మచిలీపట్నం, డిసెంబరు 24

కృష్ణాజిల్లానుండి 1967 జనవరిమాసంలో ఆయా ప్రాంతాలకు 49,750 టన్నుల బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించుకొన్నట్లు జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ యస్. దాలాజీరావు నేడిక్కడ తెలిపారు.

ఎరువులతోపాటు ఆత్మవరసి వస్తువుల కొరతగోలుమిత్తం పర్యవేక్షణపై భారత ప్రభుత్వానికి రు. 45 కోట్లు ఋణం యివ్వడానికి అంగీకరించింది.

బ్రిటన్‌లో క్రిస్మస్ మరణాలు

మొదటి 24 గంటలలో 56

లండన్, డిసెంబరు 24

బ్రిటన్‌లో క్రిస్మస్ సెలవుదినం మొదటి 24 గంటలలో రోడ్డు ప్రమాదాలలో ఇంత వరకు 56 మంది మరణించారు.

భారీ వర్షాల ఫలితంగా రోడ్లన్నీ ప్రయాణ సౌకర్యాలకు అడంకంగా వున్నాయి. 1960 నాటికంటె నిన్న మరణించినవారి సంఖ్య 16 హెచ్చు అని, రవాణా మంత్రి బార్బారా చెప్పారు.

అమెరికాలో 76 మంది మరణం

మంచు తుఫాన్ కారణంగా,

చికాగో, డిసెంబరు 24

అమెరికాలో ఇంతవరకు మంచు తుఫానువల్ల 76 మంది రోడ్డు ప్రమాదాలకు గురై మరణించారు. మరి కొందరు తీవ్రంగా వున్నారు. ఈ వారాంతానికి మంచు తుఫానువల్ల రోడ్డు ప్రమాదాలవల్ల మొత్తం 450 నుండి 750 వరకుమరణాలుసంభవించవచ్చునని, జాతీయ రక్షణశాఖమంత్రి భయాందోళనను వెల్లడించింది.

గత సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా రోడ్డు ప్రమాదాలలో 720 మంది మరణించారు.

బ్రెజిల్‌లో తీవ్ర వరదలవల్ల 13 గురి మరణం

సాహోపాలావో (బ్రెజిల్), డిసెంబరు 24

గత మంగళవారం నుండి సాహోపాలావో, భారీ వర్షాలు వరదలు సంభవించిన పరిణామంగా, 13 మంది మరణించారని అధికారులు నేడిక్కడ వెల్లడించారు.

వారిలో ఎక్కువమంది యింట్లు కూలిపోయినందువల్ల మరణించారనికూడా అధికారులు తెలిపారు.

రు. 3 లక్షల మేరకు ధాన్యం దొంగనిల్వలు

గుడివాడ తాలూకాలో ప్రత్యేక గూఢచారిశాఖచే పట్టివేత

విజయవాడ, డిసెంబరు 25

ఈనెల 23, 24 తేదీలలో గుడివాడ, దోసపాటులలో రెండు రైస్ మిల్లులపై ప్రత్యేక గూఢచారి శాఖవారు ఆకస్మిక దాడులు జరిపి సు 3,06,000ల విలువగలిగిన దొంగ నిల్వలను స్వాధీనం చేసుకున్నారని నేడిక్కడ తెలియవచ్చింది.

కృష్ణాజిల్లా గుడివాడలోని శ్రీ భవాని ప్రదర్శన్ రైస్ అండ్ ఫ్లోర్ మిల్లులో ఈనెల 23 వ తేదీన ఆకస్మిక దాడిజరిపి క్వింటాలు సు 63 లకు అమ్మవలసిన అక్కడ నిల్వ బియ్యాన్ని సు 85 లకు అమ్ముకున్నారని ప్రత్యేక గూఢచారి శాఖవారు కనుగొన్నారు అప్పుడే సు 26 వేల విలువగలిగిన 530 క్వింటాలుల దొంగ నిల్వల, అప్రకటిత నిల్వల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మిల్లు యజమాని శ్రీ వసుమర్తి ఆదినారాయణను పోలీసు నిర్బంధంలో ఉంచుకున్నారు ఈ కేసును ఆహార కంట్రోలు ఉత్తర్వులక్రింద నమోదుచేసి, గుడివాడ పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు దర్యాప్తు జరుపుచున్నారు.

గుడివాడ తాలూకా దోసపాటు గ్రామంలోని శ్రీ సీతారామ రైసుమిల్లుపై దాడిజరిపి 5,800 క్వింటాలుల దొంగనిల్వ ధాన్యాన్ని, 525 క్వింటాలుల అప్రకటిత ధాన్యం నిల్వలను స్వాధీనం పరచుకున్నారు.

ఈ నిల్వల విలువ రు. 2,80,000 లు. దాడి సందర్భంగా మిల్లు యజమానులు అక్కడ లేనందున అరెస్టులు జరగలేదని పోలీసు వర్గాలవారు చెబుతున్నారు. ఈ కేసును అత్యవసర వస్తువుల చట్టంక్రింద నమోదు చేశారు.

పై రెండు కేసుల విషయం దర్యాప్తు జరుగుతున్నది.

విజయవాడ ప్రత్యేక గూఢచారి శాఖ పోలీసు డిప్యుటీ సూపరింటెండెంటు శ్రీ వి. వెంకట రమణారెడ్డి ఆదేశాల ననుసరించి, సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ తాళ్లేశ్వరరావు నాయకత్వంలో ప్రత్యేక గూఢచారి శాఖ యిన్‌స్పెక్టర్ శ్రీ వి. ఎస్. చంద్రరావు పైదాడులను నిర్వహించారు.

సోవియట్‌పై చైనా నిందలు

కొరియా సమస్యపై లొంగుబాటు వైఖరి ప్రదర్శిస్తున్నదట

హాంకాంగ్, డిసెంబరు 24

ప్రపంచ అభివృద్ధి సమాఖ్యమహాసభలో సోవియట్ అమెరికా చేసే ప్రయత్నాలలో, కొరియా సమస్యను గూడా యిరికించాలని, సోవియట్ యూనియన్ ప్రయత్నించుచున్నదని, చైనా సోవియట్ యూనియన్‌పై నేడు దూషించింది.

కొరియా సమస్యపై సోవియట్ యూనియన్ లొంగుబాటు ప్రదర్శించే ధోరణిని అనుసరిస్తున్నదని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

గస్తీ దళాలపై మిజో తిరుగుబాటు దాడుల కొల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 25

గత శుక్రవారం కౌలాలంపుర్‌లో మిజో తిరుగుబాటుదారులు భారతీయ గస్తీ దళాలపై కాల్పులు జరిపి 7 గురి సైనికుల్ని, గస్తీ దళాలకు చెందిన నలుగురి పనివారిని చంపారు.

మిజో జిల్లాలోని బజల్ సబ్ జిబిజిలో కౌలాంపుర్ వున్నది.

ఈ ఘటనలో మరి 5 గురు సైనికులు గాయపడ్డారు, నలుగురు యింతవరకు కన్పించటలేదు.

ఖైదీలుగా నిర్బంధంలో వున్న తిరుగుబాటుదారులు కౌలాలాన్నున్న గస్తీదళాలపై వారు కాల్పులు జరిపారు. ఈ సమయంలోనే ఖైదీలు తప్పించుకొనిపోయారు.

చైనా మాజీ సైన్యాధిపతి నిర్బంధం

రెడ్‌గార్డులచే

హాంకాంగ్, డిసెంబరు 24

చైనా మాజీ సైన్యాధిపతి హో-జియాంగ్‌ను రెడ్‌గార్డులు పట్టుకొని నిర్బంధంలో వుంచారని జపాన్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

చింగ్‌ను పట్టుకొన్న విషయం పెకింగ్‌లో అంటించిన పోస్టరులో తెలిపారని గూడా వార్తాసంస్థ తెలిపింది.

హో-జియాంగ్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావోకి వ్యతిరేకి అని పట్టివ్యతిరేక రిజర్వు సభ్యుడు అయి వున్నారు.

అయితే చింగ్ మొట్టమొదటి పట్టు బట్టాడో తెలియజేయలేదు.

స్టాక్ ఆప్షనల్ కంపెనీ పరిశ్రమకు రోడ్డును నివేదన

హైదరాబాద్, డిసెంబరు 21

హైదరాబాద్‌లోని స్టాక్ ఆప్షనల్ కంపెనీకి, ఆ కంపెనీ నిర్మించిన నివాస ప్రదేశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక కోడుకు నివేదించింది.

స్వతంత్రపార్టీ అభ్యర్థుల రెండవ జాబితా

విజయవాడ, డిసెంబరు 24

రానున్న ఎన్నికలలో గతంలో ప్రకటించిన 40 శాసనసభా స్థానాలలోగాక మరొక 36 శాసనసభా స్థానాలలో తమ అభ్యర్థులు పోటీ చేయనున్నారని నేటి సాయంత్రం యిక్కడ రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

కావలి, విశాఖపట్టణం, ఖమ్మంమెట్టు, మెదక్, సిద్దిపేట, మిర్యాలగూడెం, మహబూబ్‌నగరు పార్లమెంటు నియోజకవర్గాలలో స్వతంత్రపార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నారని తెలిపారు.

పార్లమెంటు

కావలి: శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి

మిర్యాలగూడెం: శ్రీ సి. డి. నాయుడు

నిజాంబాదు, నంద్యాల, ఖమ్మంమెట్టు, మెదక్, సిద్దిపేట, మహబూబ్‌నగరు పార్లమెంటరీ నియోజక వర్గాలలో పార్టీ అభ్యర్థులు విజయం సాధించవలసివున్న అవకాశాలను పరిశీలించి కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు తగిన సిఫారసులు చేయవలసి శ్రీ గొతులప్పన్నను పార్లమెంటరీ బోర్డు అధికారమిచ్చింది.

శాసనసభా నియోజక వర్గాల అభ్యర్థులు

చిత్తూరు జిల్లా

(1) కుప్పం: శ్రీ ఆర్. వి. మునుస్వామి, (2) నగరి:- శ్రీ కె. వి. నిదయ్య (3) పుత్తూరు: శ్రీ ఆర్. రంగారెడ్డి (4) వలపనేరు, (5) పుంగనూరు, (6) తంబళ్ళపల్లి, (7) పీలేరు, (8) కాళహస్తి.

(ఈ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను ఈనెల 28 వ తేదీలోగా సిఫారసుచేసి పంపవలసిందిగా రాష్ట్ర స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు సభ్యులు శ్రీ వి. వెంకటసుబ్బయ్యనాయుడుకు అధికార మిచ్చాము.)

నెల్లూరుజిల్లా

(9) ఉదయగిరి : ఆదనేకుల నరసింహం, (10) దర్శి శ్రీ కాపూరి వెంకయ్య, (11) కావలి : శ్రీ జొన్నలగడ్డ చినసుబ్బయ్యనాయుడు 12) కొండపి, (13) కందుకూరు.(ఈనెలు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను సిఫారసు చేయడానికి శాసనసమితి సభ్యులు శ్రీ పిని కొండయ్య చౌదరికి అధికార మిచ్చారు.

గుంటూరుజిల్లా

(14) మాచర్ల : శ్రీ కర్నూపాటి కోటయ్య; (15) చీరకూరిపేట, (16) బాపట్ల, (17) పెనుకొండ, (18) యెర్రగొండపాలెం (కర్నూలుజిల్లా) (ఈ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను ఈనెల 28 వ తేదీలోగా సిఫారసు చేయడానికి శ్రీయుతులు పి.పులేటి కోటేశ్వరరావు, వి. వి. కవయ్యకు అధికార మిచ్చాము.)

విశాఖపట్టణంజిల్లా

(19) చింతపల్లి, (20) పాడేరు అభ్యర్థుల పేర్లను ఈనెల 31 లోగా సిఫారసుచేసి పంపవలసిందిగా శ్రీ వి. వి. కవయ్యకు అధికారం యిచ్చాము.)

21. యలమంచిలి: (ఈ నియోజకవర్గంలో ఇండిపెండెంటు అభ్యర్థిని బలపరచడానికి నిర్ణయించాము).

శ్రీకాకుళంజిల్లా

22. పాలకొండ, 23 పార్వతీపురం 24. యిచ్చెర్ల, 25. పాలకొండ్రి (అభ్యర్థుల పేర్లను ఈ నెల 31 లోగా పంపవలసిందిగా శ్రీ యస్. జగన్నాథానికి అధికారం యిచ్చాము.)

నల్లగొండజిల్లా

26. సూర్యాపేట: శ్రీ పి. ప్రసంగి, 27. కొండాపురనగరు: శ్రీ కె.నాగభూషణరావు (28) నకిరేకల్లు : శ్రీ పి మురహరిసిస్తా, (29) మిర్యాలగూడెం : శ్రీ యం. జోగయ్య (30) తుంగతుర్తి: శ్రీ పి. లక్ష్మీపతి. (31) హుజూర్నగర్, (32) దేవరకొండ (ఈ నియోజకవర్గాలలో అభ్యర్థులను నియమించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించడానికి శ్రీ సి. డి. నాయుడుకు అధికారమిచ్చాము.)

కరీంనగర్‌జిల్లా

(33) నేరెళ్ళ: శ్రీ యం. జె మాణిక్యరావు, (34) పైడాపల్లి: శ్రీయుతులు అనగంటిరావు, (35) సిరిసిల్ల: శ్రీ జి. గోవర్ధన్‌యాదవ్

ఖమ్మంజిల్లా

(36) మధిర: శ్రీ జి. రామచంద్రారెడ్డి

ఈక్రింది నియోజకవర్గాలలో పార్టీకి అవకాశాలను పరిశీలించి తగిన సిఫారసులు చేయవలసిందిగా రాష్ట్ర స్వతంత్రపార్టీ పార్లమెంటరీబోర్డు శ్రీ గొతు లప్పన్నకు అధికార మిచ్చింది.

మెదక్‌జిల్లా

(1) జహీరాబాద్, (2) నర్సాపూర్, (3) మెదక్, (4) [illegible], (5) [illegible]

ఖమ్మంజిల్లా

(6) పాల్వంచ,

మహబూబ్‌నగరుజిల్లా

(7) అచ్చంపేట (8) నారాయణపేట

హైదరాబాదుజిల్లా

(9) మల్కాజిగిరి (10) ఇబ్రహీంపట్నం, (11) కరూర్ మహల్, (12) అసిఫ్‌నగరు, (13) సికింద్రాబాదు (14) యాకుత్‌పురా (15) సికింద్రాబాదు

నిజామాబాద్‌జిల్లా

(16) బాన్సువాడ, (17) బోధన్

ఆదిలాబాదు జిల్లా

(18) ఆదిలాబాదు, (19) లక్సెట్టిపేట.

శ్రీ తెన్నేటి ముద్దులు

మాజీ శాసనసభా సభ్యులు శ్రీ తెన్నేటి [illegible] ఆంధ్ర ప్రజాస్వామ్య శ్రీ తెన్నేటి [illegible] నిర్ణయించిన కృష్ణా, ఆ నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ అభ్యర్థిని పోటీపెట్టే ప్రతిపాదనను విరమించుకొనవలసిందిగా విశాఖపట్టణం జిల్లా స్వతంత్రపార్టీ ఎన్నికల కమిటీకి రాష్ట్ర స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు సలహా యిచ్చింది.

విశాఖపట్టణం పార్లమెంటరీ నియోజక వర్గంలో స్వతంత్రపార్టీ అభ్యర్థిని పోటీ పెట్టాలనే జిల్లాపార్టీ అభిప్రాయంతో పార్లమెంటరీబోర్డు ఏకీభవించింది. విశాఖలో జరిగిన ప్రతిపాదనను ఈ నెల 31 లోగా సంపవలసిందిగా జిల్లాపార్టీని కోరాము.

ఎన్నికల సర్దుబాట్లు విషయంలో జిల్లాపార్టీ యూనిట్లకు స్వతంత్రం

ఇతర ప్రజాస్వామ్య ప్రతిపక్ష పార్టీలతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనే విషయంలో తుదినిర్ణయాలు తీసుకునే అధికారాన్ని ఆయా జిల్లాల పార్టీల యూనిట్ల ఎన్నికల కమిటీలకు పార్లమెంటరీ బోర్డు యిచ్చింది.

స్వతంత్రపార్టీ బలంగాలేక పోటీచేయకుండా ఉన్న నియోజకవర్గాలలో యే పార్టీకి చెందిన అభ్యర్థికి మద్దతుదారుకావద్దని, గ్రామసీమా జనవర్గ, జిల్లాపార్టీ యూనిట్లకు కార్యకర్తానుయాయులకు, అభిమానులకు పార్లమెంటరీబోర్డు విజ్ఞప్తి చేసింది. జిల్లాపార్టీ నిర్ణయాన్ని ఆనుసరించి బలపరచాలని కోరాము.

కాకుండా యిప్పటికి ప్రకటించిన నియోజకవర్గాలలో స్వతంత్రపార్టీకి కమ్యూనిస్టు పార్టీకి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకిమధ్య ఘర్షణ 20 స్థానాలలో పోటీ ఉంటుందని ఒకప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ లవ్వన్న చెప్పారు.

నర్సరావుపేట పార్లమెంటు నియోజక వర్గంలో తమఅభ్యర్థిపై, పోటీకి కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించుకొనే. ఆ పార్లమెంటరీ నియోజకవర్గంలో వినుకొండ, ఎర్రగొండపాలెం శాసనసభా నియోజకవర్గాలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకు పోటీగా తమ పార్టీ అభ్యర్థులను నియమిస్తున్నామని ఆయన తెలిపారు.

చిలకలూరిపేట, బాపట్ల శాసనసభా నియోజకవర్గాలలో తాము మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీలో పోటీకి నిర్ణయించవలసి వస్తున్నదని కూడా తెలిపారు.

ఇంతవరకు యే జిల్లాలో నూ తాము కమ్యూనిస్టు పార్టీతోగాని, మార్క్సిస్టు పార్టీతోగాని ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనలేదు. ఈ విషయం ఈ నెల చివరికి తేలుతుందనీ ఆయన మరొక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కాంగ్రెసును ఓడించాలనే చిత్తశుద్ధితో తాము ఉభయ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుచున్నామని, స్వతంత్రపార్టీ అభ్యర్థులు పోటీచేసే ప్రదేశాలలో పోటీకి నిర్ణయిస్తే వారికి మాత్రమే స్వతంత్రపార్టీ సహకారం వుంటుందని ఆయన తెలిపారు.

ఇవాళ నేరానికి ప్రధాన శత్రువు కాంగ్రెసు పార్టీనే. అందువలననిస్తాలతోలోనికి తుత్తం లేకుండా కాంగ్రెసు గద్దెనెంబడం నేటి ప్రధాన కర్తవ్యంగా తాము భావిస్తున్నామని అన్నారు.

నేడు కాంగ్రెసుపార్టీకి బుద్ధిచెప్పడానికే శ్రీ వి. కె. కృష్ణమీనన్ కాంగ్రెసుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా నిచ్చారని ఆయన వ్యాఖ్యానించారు.

ఉత్తరప్రదేశ్ ఉద్యోగుల కోర్కెలు అంగీకరించకపోతే దేశవ్యాపిత పోరాటం

అఖిల భారత రాష్ట్ర ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు అరవింద ఘోష్ హెచ్చరిక

లక్నో, డిసెంబరు 23

ఉత్తరప్రదేశ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరింపబడ నట్లయితే వారికోర్కెలను బలపరుస్తూ దేశవ్యాపితంగా రాష్ట్రప్రభుత్వోద్యోగులు ఆందోళన ప్రారంభిస్తారని అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అరవిందఘోష్ హెచ్చరించాడు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీయుత చరణ్ సింగ్ కృషలాంతో నేడు జరిగిన చర్చలు హామీ నిచ్చలేదు.

ఎరిస్తితి విషమించక ముందే ఉద్యోగుల సమస్యలలో జోక్యం కల్గించుకొని పరిష్కరించమని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి టెలిగ్రాం ద్వారా తెలియ జేశామని శ్రీ ఘోష్ తెలియజేశారు.

భవిష్యత్ కార్యాచరణను రూపొందించటానికి అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య త్వరలో హైదరాబాద్‌లో సమావేశం కానున్నదని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల కోర్కెలను బలపరుస్తూ ప్రదర్శనలు సభలు జరపమని అన్ని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అసోసియేషన్లకు వర్తమానం పంపామని శ్రీ ఘోష్ అన్నారు. ఈ సమస్యలపై చర్చించడానికి తాను త్వరలో ఢిల్లీలో కేంద్ర నాయకులతో కూడా చర్చిస్తానన్నారు.

కొన్ని సమస్యలనైనా పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి వారు పూర్వకమైన హామీ ఇచ్చినట్లయితే సమ్మెను విరమిస్తామని ఈ రోజు జరిగిన చర్చలలో తెలియజేశామని కాని ముఖ్యమంత్రి అందుకు సిద్ధపడలేదని ఆయన తెలియజేశారు.

సమ్మె విరమించిన అనంతరమే ఉద్యోగుల డిమాండ్లను గురించి తన సహచరులతో చర్చిస్తానన్న మొదటి వైఖరినే తిరిగి ముఖ్యమంత్రి నేడుకూడా వెల్లడించింది.

ఈ పోరాటాన్ని తమ ప్రతిష్ఠ సమస్యగా భావించక త్వరలోనే ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని తాము భావిస్తున్నామని నాయకులు తెలియజేశారు.

కమ్యూనిస్టుపార్టీకి జూపూడి గ్రామ శ్రమజీవుల కానుక

గుంటూరు, డిసెంబరు 25

బాపట్లతాలూకా జూపూడిగ్రామ కమ్యూనిస్టుశాఖ అధ్యర్యాన 57 మంది పేదలు ఎకరాల వరిచేను కోతకోసి వచ్చిన శ్రమదానం రు 125 లు కమ్య

లోకల్ అప్లికేషన్ ఆఫ్ విజయవాడ మున్సిపాలిటీ

(మెమోరాండం నెం 3657/AI/65-2-M A. తేది 7-5-66)

నోటిఫికేషన్

రు. 7-98 లక్షల విలువచేసే మురికినీటి పారుదల స్కీముకొరకు ప్రభుత్వ మువర్తించి రు. 5-50 లక్షలు అప్పుగా తీసుకొనుటకు విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయించినది. పైన చెప్పిన స్కీముకొరకు ప్రభుత్వమువర్తనుండి అప్పు తీసుకొనుటలో విజయవాడ పట్టణ పౌరులకు ఎవరికైనా అభ్యంతరములు ఉన్న ఎడల అట్టి అభ్యంతరములు ఈ నోటిఫికేషన్ ప్రకటించిన ఒకవారంలోపల తీసుకొనబడును. అన్ని అభ్యంతరములు శ్రీకుటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ విజయవాడ మున్సిపాలిటీవారికే వ్రాయాలి. పైన తెలిపిన పైరు తరువాత వచ్చిన అభ్యంతరములు పరిగణింపబడవు.

నిర్ణయించబడిన లోన్ అప్లికేషన్

విజయవాడ మున్సిపాలిటీ లోన్ అప్లికేషన్

1. అప్పు తీసుకొనుటకు వచ్చిన అవసరం	: మురుగునీటి పారుదల స్కీము
2. ఋణ నిధులతోచేయబడే మొత్తం పని యొక్క ఎస్టిమేషన్‌గాని లేక ఆ పని లోని భాగములుగాని	: నిర్ణయించబడిన ఎస్టిమేషన్ రు. 7-98 లక్షలు
	: దానిలోని భాగం రు. 5-50 లక్షలు
3. అప్పుగా తీసుకొనుటకు నిర్ణయించబడిన మొత్తం	: రు. 5-50 లక్షలు
4. నిధి అప్పుగా తీసుకొనుటకు నిర్ణయించబడిన సెక్యూరిటీ	: జనరల్ పంప్స్
5. చెప్పబడిన నిధి ఏ పద్దుపై క్రింపకు తీసుకొనబడినది	: ప్రభుత్వ మెమో నెం : 3657/A I/65-2-M. A తేది 7-5-66, ఆర్. ఓ. సి. నెం. 31331 / 66 - C 6 తేది 17-5-66 డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్
6. అప్పు తీసుకొనుటకు నిర్ణయించబడిన తేదీ	: 31—3—1967
7. తీసుకొనుటకు నిర్ణయించిన అప్పుకు వడ్డీ రేటు	: మామూలు విధంగానే
8. అప్పు చెల్లించవలసిన గడువు తీర్చవలసిన పద్ధతి	: మామూలు పద్ధతిలోనే
9. మున్సిపల్ బోర్డ్ అథారిటీ ఇచ్చు అర్థిక వివరాలు	: అర్థిక వివరాలు జత చేయబడినవి.

మున్సిపల్ ఆఫీసు, విజయవాడ, తేది 19-12-1966.

బి. రవీంద్రనాథ్, సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్, విజయవాడ మున్సిపాలిటీ విజయవాడ.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

R. O. C. No. ADV. 27/EE/66 తేది 14-12 66

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు తిరుమల, తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసువారిచే సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానము, తిరుపతివారికి తేదీ 4-1-1967 సాయంత్రం 3 గంటలకు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అందుకొనుటకు నిర్ణయించబడిన అఖరు తేదీకి ముందుగా ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్ లేక నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాయందు టెండరు బిడీకు వెల్లించవలసినట్లు పత్రాలా దాఖలుపరిచి, టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టి. టి. దేవస్థానములు, తిరుపతివారి నుండి ఆఫీసు పనిచేయు ఏ దినమునందైనను పొందవచ్చును. టెండరు అంగీకరించు అధికారి యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని యే కారణము తెలుపకనే నిరాకరించు అధికారము కలిగియున్నాడు.

వరుస నెం.	పని పేరు	పని విలువ	దరావత్తు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంటువెల
		రు.	రు.		రు.
1.	TR నెం. 146 : తిరుమలలో నివ్వబడిన నివాస గృహములకై 2 వ దశ కట్టుట	1,94,800	4,900	1 సం.	10
2	TR నెం. 147 : తిరుమలలో ఎస్. జి. సి. ప్రాంతంలో 6 వ కాటేజి కట్టుట	20,000	500	6 నెలలు	5
3.	TR నెం. 148—do—6 వ కాటేజి కట్టుట	20,000	500	,,	5
4	TR నెం. 149—do—7 వ కాటేజి కట్టుట	20,000	500	,,	5
5.	TR నెం. 150 —do—8 వ కాటేజి కట్టుట	20,000	500	,,	5
6.	TR నెం. 151 —do—9 వ కాటేజి కట్టుట	20,000	500	,,	5
7.	TR నెం. 152 తిరుపతియందలి ఎస్. వి. సంగీత నృత్య కళాశాలలో వైపున ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ ఏర్పాటు చేయుట	57,300	1,430	2 నెలలు	5
8.	TR నెం. 153 తిరుపతి ఎస్. వి. డబ్ల్యు. కాలేజి 3 వ హాస్టలు నకు లోపైపున ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషనుఏర్పాటుచేయుట	21,900	550	2 నెలలు	5
9.	TR నెం. 154 తిరుపతి ఎస్.వి. కొత్త ఆస్పత్రికాలేజి. అవసరపు భవనములకు లోపైపున ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషనులు ఏర్పాటు చేయుట	25,900	650	2 నెలలు	5
10.	TR నెం. 155. తిరుపతి టి.టి.డి. డబ్ల్యు.క్వార్టర్సుకు, బ్రూక్ కేస్ హోల్డర్లు సప్లయి చేయుట.	13,010	330	1 నెల	5

టి. టి. డి. తిరుపతి

(సం) ఎస్. చెంచ్ రాజా, ఫార్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కాందిశీకపునరావాస పథకాలకు సహాయం

రాష్ట్ర ప్రభుత్వ శాఖలద్వారా చెయ్యాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 24

బర్మా, సింహళాలనుండివచ్చిన భారతీయ కాందిశీకులకు పునరావాసం కల్పించడానికి గాను పబ్లిక్ రంగంలోని పరిశ్రమలకు, ప్రైవేటు పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వ శాఖల ద్వారా కేంద్ర పునరావాస శాఖ ఆర్థిక సహాయం చెయ్యాలని, పునరావాస పథకాలపై వర్షం జరపడానికి నడిక్కడ సమావేశమైన రాష్ట్ర పునరావాస శాఖల కార్యదర్శుల సమావేశం విచారణ చేసింది.

కాందిశీకుల ఉద్యోగ కల్పనను దూర ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పడంవల్ల వాటిని నిర్వహించడం కష్టంగా వుందని పునరావాస పథకాలపై కేంద్రపరిధి పరిస్థితి సమావేశం అభిప్రాయం వెలిబుచ్చింది.

ప్రైవేటు పరిశ్రమలకు ఆర్థిక సహాయం యివ్వడంలో ప్రస్తుతం విధించిన షరతులు ప్రోత్సాహకరంగా లేవని, బర్మా, సింహళ దేశాలనుండి వచ్చినవారికి ఉద్యోగాలిచ్చే పరిశ్రమలకు, సహకార సంఘాలకు యిచ్చినట్లుగానే పన్నుల మినహాయింపు అనులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు తెలియజేశారు.

కాందిశీక కుటుంబాల ఉద్యోగ కల్పనకు యింకా పథకాలు రూపొందించని రాష్ట్రాలు తొందరగా అట్టి పథకాల్ని చేబట్టాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధాని అధ్యక్షతన విశ్వభారతి స్నాతకోత్సవం

శాంతినికేతన్, డిసెంబరు 24

విశ్వభారతి స్నాతకోత్సవానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు.

భారతదేశ మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ స్నాతకోపన్యాసం యిచ్చారు. 218 మంది విద్యార్థులకు వివిధ డిగ్రీలు, డిప్లమాలు యివ్వబడ్డాయి.

బెంగాల్ గవర్నరు శ్రీమతి పద్మజా నాయుడు విద్యామంత్రి రవీంద్రలాల్ షా, ప్రొఫెసర్ సత్యేంద్రబోసు, అతుల్య ఘోష్ ప్రభృతులు కూడా ఉత్సవాలకు హాజరయ్యారు.

డాక్టర్ సునీతికుమార్ ఛటర్జీ, శ్రీ సుధీరాజన్ దాస్, హవాయి విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ వార్నెస్ అలెగ్జాండర్ మూర్‌కు సాహిత్యంలో డాక్టరేట్ బిరుదు ప్రదానం చేశారు.

స్నాతకోత్సవం విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి సందేశాలు పంపారు.

విశ్వభారతి విద్యార్థుల ప్రవర్తన చెప్పుకోదగినదిగా వున్నట్లు వైస్ ఛాన్సలర్ కాళీదాస భట్టాచార్య తెలియజేశారు.

చతుర్థ ప్రణాళికాకాలంలో విశ్వభారతిలో తమిళం, తెలుగు, ఉర్దూభాషల్లోను, రష్యన్‌లోను డిప్లమా సర్టిఫికెట్టుకోర్సులు ప్రవేశపెట్టనున్నట్లు, చెన్నాభాషలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుప్రవేశపెట్టినట్లుఆయన తెలియజేశారు. హిందీ, బెంగాలీ పదకోశం తయారుచేయడానికి కేంద్ర మంత్రిత్వశాఖలోని హిందీ డైరెక్టరేట్‌తో సంప్రతింపులు జరుపుతున్నట్లు తెలియజేశారు.

నేటి మధ్యాహ్నం ప్రధాని ఢిల్లీ వెళ్ళడానికి పాలమ్ విమానాశ్రయానికి వెళ్లారు.

మొక్కజొన్నకు తగినంత మార్కెట్ లభ్యమగుటలేదట!

శ్రీ వి. కె. ఆర్. వి. రావు వెల్లడి

బెంగుళూరు, డిసెంబరు 23

మైసూరు రాష్ట్రంలో మొక్కజొన్నపంట చాలా విరివిగా పండినదని, కాని ఆ పంటకు తగిన మార్కెట్ లభ్యం కావటంలేదని ప్రణాళికాసంఘసభ్యుడు శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడిక్కడ అన్నారు.

భారత ప్రభుత్వ ఆదేశాల ననుసరించి మొక్కజొన్న పంటకు మార్కెటును కనుగొనటానికి పథకాలు జరుగుతున్నవని శ్రీ రావు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పతో అన్నారు.

ఈ సంవత్సరం మైసూర్ రాష్ట్రంలో 10 వేల టన్నుల సంకరజాతి మొక్కజొన్న పండినది. వచ్చే ఏప్రిల్‌కు ఈ ఉత్పత్తి దాదాపు 70 వేల టన్నులకు చేరేటట్లుగా వున్నది.

అదనంగా పండుతున్న రకం పంటకు తగిన మార్కెట్‌ను కనుగొనుటకై ఆహారశాఖ, వ్యవసాయశాఖ సమన్వయ మవ్వగలిగితే రైతులకు కష్టం కలిగిందనుండా వుండవచ్చునన్నారు.

మైసూర్‌నుండి 25 వేల టన్నుల గోధుమను అమ్ముటకై ఆహార కార్పొరేషన్‌వారు టెండర్లు పిలిచినట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు. సంకరజాతి మొక్కజొన్న, జొన్న మైసూర్‌లో దాగా పండుతుందని శ్రీ రావు అన్నారు.

మొక్కజొన్నను సక్రమమైన ధరకు అమ్ముటకై ఆలోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప జనవరి 3 క్వింటాల్ 55 రూపాయలు చొప్పున కొనుటకు ప్రభుత్వం నిర్ణయించుకున్నదనీ, కాని రైతులు ఇంకా ఎక్కువ ధర కావాలని కోరుకున్నారని అన్నారు.

కొద్ది మాసాలక్రితం మొక్కజొన్నలు క్వింటాల్ 80 నుండి 85 రూపాయల పరకు అమ్మినవి.

డేవిస్ కప్ ఛాలెంజి రౌండ్ నేడే ప్రారంభం

మెల్‌బోర్న్, డిశంబరు 25

డేవిస్‌కప్ ఛాలెంజి రౌండ్ పోటీ మెల్‌బోర్న్‌లో 26 వ తేదీ (సోమవారము) ప్రారంభం కానున్నది. ఈ పోటీలో ప్రఖ్యాత భారత ఆటగాండ్రు శ్రీ రామనాథన్ కృష్ణన్, శ్రీ దీపుముఖర్జీ లియువుతే పాల్గొనబోతున్నట్లు తెలుస్తున్నది. మూడురోజుల పాటు జరిగే ఈ టెన్నిస్ పోటీలో ప్రపథమంగా భారత్-ఆస్ట్రేలియాపై ఆడుతుంది. కృష్ణన్, ముఖర్జీలు మొదట ప్రముఖ అమెరికన్ ఆటగాండ్రతో ప్రాక్టీసు కొరకు రెండు మ్యాచ్ ఆడారు. ఇదివరకూ అధ్యక్షీయ నేర్పును ప్రదర్శించారు.

భారత జట్టులోని ప్లేయర్స్‌లో, విజయ్ ప్రకాశ్ మిశ్రాలు అత్యవసరమైతేనే తప్ప ఈ పోటీలో పాల్గొనరు. ఆస్ట్రేలియాను కప్ పోకుండా భారతదేశ సంపాదించి భారతీయ చరిత్రలో క్రొత్త మలుపును సృష్టించాలని మన ఛాంపియన్స్ ద్వయం అవిరళ కృషి చేస్తున్నారు.

మొన్న జరిగిన టెస్టుమాచ్‌లో శ్రీరామనాథన్ కృష్ణన్ ప్రేక్షకుల మన్ననలు పొందారు.

కృష్ణన్ నేర్పును అభినందిస్తూ సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ పత్రిక ఈ విధంగా వ్రాసింది.

శ్రీరామనాథన్ కృష్ణన్ ప్రముఖ ప్రపంచ ఆటగాండ్రలో ఒకరని గుర్తించబడతాడు, బహుశా ఆతను తన సింగిల్స్ గేమును గెలుచుకొనవచ్చు, ముఖర్జీ విజయం పొందినయితే అది టెన్నిస్ చరిత్రలోనే అద్భుతం అని వ్రాసింది.

గత సంవత్సర వింబుల్డన్ చాంపియన్ రాయ్ ఎమెర్సన్, ప్రిన్ స్టోల్లీ ఆస్ట్రేలియా తరపున సింగిల్స్ పోటీలో పాల్గొననున్నట్లు భావించబడుతుంది. జాన్ న్యూకోంబ్, టోనీ రూయీతో కలిసి వీరు డబుల్స్‌లో పాల్గొంటారు.

ఇప్పటికి ఆస్ట్రేలియా డేవిస్ కప్ 20 పర్యాయములు గెలుచుకున్నది. అంటే అమెరికా కన్నా ఒక పర్యాయం ఎక్కువ.

కూయాంగ్‌లోని డేవిస్‌కప్ కోర్టును నిన్న భారతీయ ఆటగాండ్రుపయోగించుకొన్నారు.

భారతీయ నాన్-ప్లేయింగ్ కెప్టెన్ అల్. కె. అన్నా, కృష్ణన్, ముఖర్జీ, ప్రేమ్‌జిత్‌లాల్ నిన్న ఆ కోర్టులో ట్రయల్ గేము ఆడారు.

మొత్తం 5 అటల్లో ఆస్ట్రేలియా తప్పని సరిగా 3 గెలుచుకొంటుందని ఆస్ట్రేలియన్ టెన్నిస్ పరిశీలకులు భావిస్తున్నారు.

డ్రా వేయబోయేముందు 30 నిమిషాల పరకు భారతీయ ఆటగాండ్రు ప్రాక్టీసు గేము ఆడతారని శ్రీ అన్నా తెలియజేస్తున్నారు.

ఛాలెంజి రౌండ్‌కు రేడియో ప్రత్యక్ష వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, డిసెంబరు 25

డిసెంబరు 26,27, 28 తేదీలలో మెల్‌బోర్న్‌లో జరగనున్న డేవిస్‌కప్ ఛాలెంజి రౌండ్‌లో భారత్ ప్రప్రథమంగా పాల్గొంటున్నది.

ఈ పోటీయొక్క ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని మెల్‌బోర్న్‌లోను, భారతీయ శ్రోతలకు ఆస్ట్రేలియా రేడియో ప్రసారం చేస్తున్నదని ఆస్ట్రేలియా హైకమిషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఆల్‌ఇండియా రేడియో వ్యాఖ్యాతలు శ్రీ వి. యం. చక్రపాణి, శ్రీ నరేష్ కుమార్‌లు భారత్‌లో ప్రసారమయ్యే ఆస్ట్రేలియా రేడియో స్టేషన్ల ప్రసారాలలో ఆస్ట్రేలియా వ్యాఖ్యాతలతో కలిసి పాల్గొంటారు.

మెల్‌బోర్న్‌లోని హామోగ్ టెన్నిస్ కోర్టు నుండి నేరుగా ఇంగ్లీషు వ్యాఖ్యాన ప్రసారం 21540 K/S (13.93 మీటర్లు) మీద ఉదయం 8-30 నుండి ప్రసారం జరుగుతుంది.

హిందీ వ్యాఖ్యాన ప్రసారం 21640-K/S మీద (13.86 మీటర్లు) సోమవారం ఉదయం 8.25 నుండి, మంగళవారం ఉదయం 9-25 నుండి, బుధవారం ఉదయం 8.40 నుండి ప్రత్యక్ష వ్యాఖ్యాన ప్రసారం జరుగుతుంది.

భోపాల్‌లో వెస్టిండీస్ జట్టు

భోపాల్, డిసెంబరు 24

వెస్టిండీస్ జట్టు నేటి సాయంత్రం 5 పి నుండి విమానంలో భోపాల్ చేరుతున్నారు. గార్‌ఫీల్డ్ సోబర్స్ నాయకుడుగా వున్న ఈ జట్టులో 200 మంది క్రికెట్ క్రీడాకారులు పిండు ఏర్పాటు చేశారు.

మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యం. కౌల్, శ్రీ యస్. ఎ వారి వారికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

వైజాగ్‌లో టెన్నిస్ పోటీలు

విశాఖపట్నం, డిసెంబరు 24

సెంట్రల్‌లో నేటి సాయంత్రం జరిగిన వైజాగ్ జూనియర్ ఛాంబర్స్ టెన్నిస్‌పోటీలో శ్రీ యం. రామం, శ్రీ యస్. పి. మనోహర్‌ను ఓడించారు.

ఎలిమినేషన్. శ్రీ యం రామం 6-0 6-2 స్కోరుతో శ్రీ మనోహర్‌ను, ఎ. ప్రసన్న కుమార్, శ్రీ చక్రరాజును 6-3, 6-1 స్కోరుతోను, ఎం. గోపాలకృష్ణ శ్రీ ఆర్ కె. గోపాల్‌ను 6-0 6-2 స్కోరుతోను, శ్రీ కె. మోహన్, శ్రీ వాసుదేవరావును 6-1, 6-1 స్కోరుతోను, శ్రీ నరసింహారావు, శ్రీ కామరాజును 8-6, 6-4 స్కోరుతోను ఓడించారు.

డేవిస్‌కప్ ఛాలెంజిరౌండ్ డ్రా

మెల్‌బోర్న్, డిశంబరు 25

రేపు ప్రారంభమయ్యే డేవిస్ కప్ ఛాలెంజిరౌండ్ డ్రా వివరాలు

సింగిల్స్ - సోమవారం

రామనాథన్ కృష్ణన్ VS స్టోల్లీ

జె. దీపుముఖర్జీ / రాయ్ ఎమెర్సన్.

డబుల్స్-మంగళవారం

కృష్ణన్, ముఖర్జీ VS ఆస్ట్రేలియా టీమును రేపు ప్రకటిస్తారు.

సింగిల్స్-బుధవారం

కృష్ణన్ VS ఎమెర్సన్.

ముఖర్జీ VS స్టోల్లీ.

జీవకణం రహస్యాన్ని భేదించడంలో విజయం ?

జీవలక్షణాలు కల 'ఇన్సులిన్' స్ఫటికాన్ని తయారు చేయడంలో చైనాశాస్త్రజ్ఞుల కృతకృత్యం

హాంగ్‌కాంగ్, డిసెంబరు 25

చైనా శాస్త్రజ్ఞులు ప్రపంచంలో తొలిసారిగా జీవలక్షణాలు కల 'ఇన్సులిన్' స్ఫటికాన్ని రూపొందించడంలో కృతకృత్యులైనట్లు నవచైనా వార్తాసంస్థ నేడు పెకింగ్‌నుండి తెలియజేసింది.

జీవకణం ఏర్పడటానికి ప్రాథమికగా ఎంతవలే 'ఇన్సులిన్' సంయోగాన్ని సంశ్లేషం చేయడంలో విజయం పొందారని ఈ వార్తా సంస్థ తెలియజేసింది.

స్ఫటికాకారంలోవున్న ఈ 'ఇన్సులిన్' మిశ్రమపదార్థం జీవలక్షణాలను కల్గివున్నదని వీరు తెలుపుతున్నారు.

ఈ విజయానికి మూలం 'మావో భావనే' కారణమని పీపుల్స్‌డైలీ ఎడిటోరియల్ ప్రకటించింది.

'లిబరేషన్ డైలీ' ఈ అద్భుత రహస్యాన్ని భేదించడానికి ప్రకృతి సూత్రాలను అవగాహన చేసుకోడానికి "మావో భావనలే" మూలమని వ్రాసింది.

భారత్‌కు 6.5 కోట్ల డాలర్ల అంతర్జాతీయ సంస్థ రుణం

న్యూఢిల్లీ, డిసెంబరు 24

భారతదేశానికి 6.5 కోట్ల అమెరికా డాలర్లకు సమానమైన రుణాన్ని యివ్వడానికి ప్రపంచ బ్యాంకుకు అనుబంధ సంస్థఅయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అంగీకరించిందని నేడిక్కడ విడుదలచేసిన ప్రకటనలో తెలిపారు.

6వ అఖిలభారత అభ్యుదయ రచయితల మహాసభ

న్యూఢిల్లీలో

విజయవాడ, డిసెంబరు 25

అఖిలభారత అభ్యుదయ రచయితల 6వ మహాసభ డిశంబరు 23 నుండి 1967 జనవరి 1వ తేదీవరకు న్యూఢిల్లీలో జరుగుతుంది.

ఈ మహాసభలో అభ్యుదయ రచయితల కృషి గురించి ప్రాధాన్యం యిస్తూ, వివిధ సాహిత్యాలలోని పోకడలను గురించి చర్చలు జరుగుతవి. ఈ మహాసభలో పత్రినిధులుగా పాల్గొనవలసిన తెలుగురచయితలు, తమ పేర్లు, తమ భాషా ప్రాంతంలోని ఆర్గనైజింగ్ కమిటీలనుండి నిర్ణయించుకోవాలి.

ఈ కింద పేర్కొనబడిన రచయితలు తెలుగు భాషా ప్రాంత ఆర్గనైజింగ్ కమిటీలో సభ్యులు - (1) మహాకవి శ్రీశ్రీ (2) కె. వి. రమణారెడ్డి, (3) తుమ్మల వెంకట్రామయ్య, (4) మహీధర రామమోహనరావు (5) ఎ. రమావతి రావు (ఎంఎల్‌సీ) (6) కొడవటిగంటి కుటుంబరావు (7) ఆవంత్స సోమసుందర్.

భారత రక్షణ మంత్రి సోవియట్ రక్షణశాఖ ఉపమంత్రి స్పష్టీకరణ

మాస్కో, డిసెంబరు 24

అమెరికా దురాక్రమణ ముగిసేంతవరకూ ఉత్తర వియత్నామ్‌కు సోవియట్ యూనియన్ రాజకీయంగా, ఆర్థికంగా, సైనికంగా ఇతోధిక సహాయాన్ని అందజేస్తూనే వుంటుందని సోవియట్ డిప్యూటి రక్షణమంత్రి జనరల్ పావెల్ బాటిట్స్కీ నేడు ఉద్ఘాటించారు

సోవియట్ రక్షణ మంత్రిత్వశాఖ వార్తా పత్రిక "రెడ్ స్టార్"లో" అనున ఒకవ్యాసం వ్రాస్తూ, వియత్నాం సమస్యపై సోవియట్ యూనియన్ యితర సోషలిస్టు దేశాలపన్న ప్రత్యేకించి అమెరికావారు నేలాంటి ప్రమాదం పెట్టుకోవద్దని తెలిపారు.

ఆయన యింకా యిలా వ్రాశారు:

వియత్నాం ప్రజల చేతులలో వుంచబడిన సోవియట్ ఎగిక వైపుణ్యం అమెరికా విమానాలను వ్యతిరేకంగా విజయవంతమైన పలితాలను సాధించింది. ఎన్ని ఆధునికులు కలిగినా సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాల సహాయంతో వియత్నాం ప్రజలు విజయం సాధించగలరని సోవియట్ యూనియన్ దృఢ విశ్వాసంతో వున్నది. వియత్నాం ప్రజలపై తాము జరుపుతున్న దారుణ యుద్ధం యెన్నటికీ చెల్లనేదని అమెరికా నైపుణ్యాలు గమనించాలి."

కాథలిక్కుల ప్రార్థనలు

సైగాన్, డిసెంబరు 25

వియత్నాంలో శాశ్వతంగా పోరాట విరమణ జరగాలని, కాథలిక్కులు నేడిక్కడ ప్రార్థనలు జరిపారు.

43 గంటలపాటు పోరాటవిరమణ సంవర్ధంగా సైగాన్‌లో మామూలుపరిస్థితి నెలకొంది

అమెరికా పాశవిక చర్యలు

సైగాన్, డిసెంబరు 24

శనివారం ఉదయం 7 గంటలకు క్రిస్మస్ పోరాట విరమణ ఉపసంహరణలో నిరి వచ్చే ముందుగా, జనసమర్థిమానదాలలో ఉత్తర వియత్నాంను పట్టిపీడిస్తూనే అమెరికా విమానాలు 7 పంతెలను పేల్చివేశాయని, అమెరికా సైనికాధికారి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఈ పంతెనలన్నీ హనోయికు పశ్చిమంగా దీన్‌పిన్ ప్రాంతంలో నిర్మించబడి వున్నాయని అయన అన్నారు.

వీటిపై యస్-105 విమానాలు బాంబులు వేశాయి.

నైపుణ్యక మంచుకొరకు అనుమైన్న ఉత్తరంగా, హాంగ్‌జాయ్ రేవుకు దక్షిణంగా 33 మైళ్ళ దూరంలో ఉత్తర వియత్నాంలోవున్న గిడ్డంగి ప్రాంతాలలో నిన్న బి. 52 విమానాలు బాంబులు వేశాయని అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉత్తర వియత్నాంపై ఒకేరోజు బి. 52 విమానాలు రెండుసార్లు బాంబులు వేయడం ఇదే ప్రథమం.

క్రిస్మస్ పోరాట విరమణ జరిగినతర్వాత వ్యాన్‌హోమ్ మండలంలో, అమెరికా హెలికాప్టర్ కాల్పులు జరిపినవని, అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు. వివరాలు యింకా అందలేవని కూడా ఆయన చెప్పారు.

ఉత్తర వియత్నాం నిరసన

హనోయి, డిసెంబరు 24

అమెరికాకు చెందిన అనేక విమానాలు ఉత్తర వియత్నాం గగన సీమాతిక్రమణ చేస్తున్న అమెరికా దురాక్రమణదారుల చర్యలు వియత్నాంపై దురాక్రమణలు ఉధృతం చేయాలన్న తమ పథకాలను తెలియచేస్తున్నాయని యీ నిరసనలో తెలియాలు.

వియత్నాంగ్ సందేశం

హనోయి, డిసెంబరు 24

వియత్నాంలో అమెరికా జరుపుతున్న యుద్ధాన్ని ఖండిస్తున్న నిజమైన అమెరికా ప్రజలకు క్రిస్మస్‌సందర్భంగా ఒక సందేశం యిస్తూ కృతజ్ఞత తెలిపింది.

యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న శాస్త్రజ్ఞులను, మేధావులను, విద్యార్థులను, కార్మికులను, మత నాయకులను, తదితరులను కృతజ్ఞత చెప్పడంచింది.

దక్షిణ వియత్నాం విముక్తి సంఘపు (వీసీఎం) అధ్యక్షుడు సుయోన్ థాంగ్ యీ సందేశం యిస్తూ అమెరికాప్రజలకు ఆత్మీయుల సందేశాలు.

కాంగ్రెస్, న్యాయస్థానం ఆత్మపరిశీలన చేసుకొని మారకపోతే, వాళ్ళారే శాంతి కోసం స్త్రీలను ఎలా తరమైన ప్రతీకలుగా మేమెల్లప్పుడు ధ్యానం పులుపుతూంటారో ఆ సందేశంలో తెలిపారు.

దక్షిణవియత్నాంలో అమెరికా ప్రభుత్వం నాశిస్తున్న పాశవిక యుద్ధం వియత్నాం ప్రజలలో మరుపేని ద్వేషాన్ని రగిల్చిందనీ, అయన తెలిపారు.

ఎక్కడ రంగు కావలెనో అక్కడి

పషియన్ పెయింట్స్

LPE Aiyars. A. 348 T6

క్లోన్సర్ బ్రదర్స్ లి., క్లోన్సర్‌వాడి - జిల్లా సాంగ్లి •

బ్రాంచి ఆఫీసు: మెసర్సు క్లోన్సర్ బ్రదర్స్ లిమిటెడ్. 339/2 & 3. రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్. (ఆం. ప్ర.)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర అచ్చు ప్రింటర్స్, విజయవాడ-4.